నేటి దినపత్రిక
# సూర్య
www.surya.com
శనివారం
13 జులై
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్




# రక్తం తాగుతున్న పరీక్షలు



- అనుమతుల్లేకుండానే రక్త పరీక్ష కేంద్రాలు
- అర్హతలు లేకుండానే పరీక్షలు.. డబ్బు గుంజుడే ప్రధానం
- ఒక ఆస్పత్రిలో ఒకలా.. మరోచోట ఇంకోలా పొంతనలేని ఫలితాలు
- అవగాహన లేక ఆర్థికంగా నష్టపోతున్న బాధితులు
- అదే అదునుగా యాజమాన్యాల దోపిడీ
- పర్యవేక్షణ లేదు.. పరిశీలన అంతకంటే లేదు

3లో

రక్త పరీక్షలకు గ్యారెంటీ లేకుండా పోతోంది.. ఏదైనా జబ్బుతో.. అది చిన్నదైనా.. పెద్దదైనా అస్పత్రికి వెళ్లగానే కొందరు వైద్యులు మొదట ఇచ్చే షాక్.. రక్త పరీక్షలు.. ఇందులో అంతగా ఏముందో గానీ వేలకి వేలు వదిలించుకోవాల్సిందే.. అన్నీ బావున్నా ఏదో ఒక సాకుతో వారం రోజులకు మందులు రాసి మళ్లీ రండని చెప్పడం కొందరు వైద్యులకు సాధారణమైంది.. వారం తరువాత వచ్చినా కథమొదటికే.. మళ్లీ పరీక్షలు.. గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న తంతు ఇది.. దీనికి ముగింపేమిటో ఎవరికీ అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్న.. ఇక మరోవైపు అసలు రక్త పరీక్ష కేంద్రాలకు అనుమతులున్నాయా..? వాటిలో పనిచేసే వ్యక్తులు అర్హులేనా అన్న ప్రశ్నలు కూడా ఉదయిస్తున్నాయి.. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ, అజమాయిషీ లేకపోవడమే ఒక కారణంగా తెలుస్తుంటే అంతా లాలూచీ అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

– నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు

# రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో 50వేల ఉద్యోగాల కల్పనకు కృషి

## మచిలీపట్నం ఎంపీ బాలశౌరి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విభజన హక్కుల్లో భాగమైన బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరి మచిలీపట్నాని కి సాధించి రూ.లక్ష కోట్ల పెట్టుబడి, యువతకు 50వేల ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలో ప్రజా కృతజ్ఞత సభ జరిగింది. తామిద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించిన అవనిగడ్డ నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఈ సభకు విచ్చేసి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలతో సీఎం చంద్రబాబు ప్రోత్సాహం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరి

వివరాలు 3లో




## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఐపీఎస్ లపై కేసు నమోదు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కొందరు ఐపీఎస్ లు తో పాటుగా మరొక డాక్టర్ పై గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన తొలి కేసు ఇది. మాజీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు ఐపీ ఎస్ పీవీ సునీల్ కుమార్, మాజీ ఇంటిలిజెంట్ చీఫ్ సీతారామాంజ నేయులు పై కేసు నమోదు అయింది.

వివరాలు 3లో

## ఎమ్మెల్యే జీవీ చొరవతో గుండ్లకమ్మ నుండి త్రాగునీరు

### సింగర చెరువు ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే
### శుద్ధమైన త్రాగునీరు అందిస్తాం: కలెక్టర్



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుండ్లకమ్మ నది నుండి వినుకొండ పట్టణానికి త్రాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. తొలి ఏకాదశి పండుగ నిర్వహణపై సమీక్షలో భాగంగా శుక్రవారం వినకొండకు వచ్చిన

వివరాలు 3లో



## నేషనల్ హ్యూమన్ రైట్స్ జనరల్ సెక్రటరీగా మెండెం..



**తుళ్లూరు మేజర్ న్యూస్:** నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మెండెం. కోటేశ్వరరావు కు నియామకపు ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు జి చిట్టిబాబు నుండి గురువారం నియామకపు ఉత్తర్వులు అందినట్లుఎం కోటేశ్వరావు తెలిపారు. రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామం కు చెందిన కోటేశ్వరరావు గత 10 ఏళ్లుగా హ్యూమన్ రైట్స్ పై పోరాటం సాగిస్తు సేవలందిస్తున్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని నాకు గౌరవం లభించింది అని కోటేశ్వరరావు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కులను హరించే విధంగా ఎవరైనా ప్రయత్నిస్తే సహించేది లేదని సమస్య ఉన్నచోట కు వెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని మెండెం. కోటేశ్వరరావు అన్నారు .కోటేశ్వరావుకిగౌరవప్రదమైన జాతీయ స్థాయిలో ఈ పదవి రావడం పట్ల పలువురు సంతోషం వెలిబుచ్చారు.

## భాజపా నాయకుల ఛాయ్ పే చర్చా కార్యక్రమం



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టి మండల అధ్యక్షులు విశ్వనాధుని హరి ప్రసాద్ గారి అద్వర్యంలో ఫిరంగిపురం మెయిన్ రోడ్డులో గల చంద్ర ఎలెక్ట్రానిక్స్ వద్ద చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఫిరంగిపురం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా జరిగే కొండ మీద ఉన్న కార్మెల్ మాత ఉత్సవాలను గురించి మరియు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు తమ వంతు చేయవలసిన సేవా కార్యక్రమాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రావూరి నారాయణ రావు, యస్ సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొర్రెపాటి చంద్ర శేఖర్, తిప్పారెడ్డి కాశి విశ్వనాధ రెడ్డి, చదల వాడ శ్రీనివాస రావు, నేరెళ్ళ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ & జె.సి.లో "కమోడిటీ డెరివేటివ్స్" పై సెమినార్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** దేశ ఆర్థిక పురోగతి సాధనలో ఆలోచనాత్మక కమోడిటీస్ ట్రేడింగ్ ప్రధాన భూమిక పోషిస్తుందని మల్టీ కమోడిటీ ఎక్స్చేంజి అఫ్ ఇండియా లిమెటెడ్ సీనియర్ మేనేజర్ & స్టేట్ హెడ్ ఎమ్. సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజి బోర్డు అఫ్ ఇండియా సహకారంతో కళాశాల ఈ డి సెల్ మరియు ఆర్ జె ఈ-నెస్ట్ ( ఐ టి బి ఐ ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కమోడిటీ డెరివేటివ్స్" అనే సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. దేశ ఆర్థిక స్థితిగతి పై కమోడిటీస్ ట్రేడింగ్ యొక్క ప్రభావాన్ని విద్యార్థులకు వివరించారు. భారత దేశాన్ని సుసంపన్నమైన దేశ నిర్మాణం దిశగా విద్యార్థులు వర్తక వ్యాపార విజయంలో సులభతర ఆలోచనలు చేయాలని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. భారతదేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన కమోడిటీ ఎక్స్చేంజీలలో ప్రధాన సంస్థలలో ఒకటైన మల్టీ కమోడిటీ ఎక్స్చేంజి అధికారులు మరియు నిపుణుల బృందం తమ కళాశాల విద్యార్థులకు ఈ సదస్సు ద్వారా సందేశాన్ని అందించడం ఆనందదాయకని ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ శ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ వారిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ అతిధిని సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల ఈడి సెల్ కన్వీనర్ డా: సజ్జా రాధికా, కళాశాల ఇంక్యూబేషన్ సెంటర్ సి ఈ ఓ డా: మహేంద్ర వర్మా తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్లలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి

**గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే - గల్లా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న కృష్ణ నగర్ ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి డివిజన్ అధ్యక్షుడు మానం శ్రీనివాస్ తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు బజార్ ను సందర్శించి రైతులకు మెరుగయిన సౌకర్యాలు కల్పించాలని,అదే మాదిరిగా పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలనిఅధికారులకు సూచించారు. దళారులు ఎవ్వరు రాకుండా రైతులే నేరుగా ప్రజలకు కూరగాయలను విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కాంద్రు శ్రీనివాస్ ,టీడీపీ నేతలు , రైతు బజార్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విఐపి ఏపీ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు



**తుళ్లూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలకు చెందిన 48 మంది గ్రామీణ నిరుపేద విద్యార్థులకు విఐటి -ఏపి విశ్వవిద్యాలయంలో సార్స్ ద్వారా ఉచిత ప్రవేశాన్ని పొందారు అని విఐపి ఆంధ్ర ప్రదేశ్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్ లో జిల్లా టాపర్‌లుగా ఉన్న 48 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను స్టార్స్ పథకం ద్వారా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించేటందుకు అవకాశం కల్పించటం జరిగింది. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు విద్య మరియు హాస్టల్ సౌకర్యాలలో 100% ఫీజు మినహాయింపును అందించి వారి జీవితాలను మెరుగు పరిచే లక్ష్యంతో రూపొందించిన పథకం.మొదట ఈ పథకం తమిళనాడులోని వెల్లూరులోని విఐటి విశ్వవిద్యాలయంలో 2008లో వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ ఎజి. విశ్వనాథన్ చేతులమీదుగా ప్రారంభమైంది. తదుపరి విఐటి చెన్నై, విఐటి-ఏపి , విఐటి-భోపాల్ క్యాంపస్ లకు విస్తరించింది.ఈ సందర్భంగా విఐటి - ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్. వి. కోటా రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్యే సరైన ఆయుధం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని అతి సామాన్యమైన కుంటుంబాలనుండి వచ్చిన ప్రతిభావంతమైన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నతవిద్యను అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి సమాజానికి అందించే ఆధ్భుతమైన పథకమే స్టార్స్ పథకమనితెలియచేసారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర మూదుగంటి మాట్లాడుతూ అర్హులైన ప్రతి విద్యార్థికి వారి కలలను సాకారం చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, వారి కలలు సాకారం అయ్యేలా విఐటి - ఏపి విశ్వవిద్యాలయం ఎప్పుడు అండగా నిలుస్తుందని తెలియచేసారు. సామాజిక-ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి విద్యే చక్కటి పరిష్కారమని అన్నారు. ఉన్నత విద్య ద్వారా విఐటి-ఏపీ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ జాన్ ప్రదీప్ (డిప్యూటీ డైరెక్టర్ - అడ్మిషన్స్), డాక్టర్ ఎ మనోజ్ కుమార్ మిశ్రా (అసిస్టెంట్ డైరెక్టర్ - అడ్మిషన్స్) డాక్టర్ వెంకంట లక్ష్మి (స్టార్ పథకం కోఆర్డినేటర్), దయానంద్ గుంటి (చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తాడిశెట్టి వెంకట్రావు జన్మదిన వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు - 2 మాజీ శాసన సభ్యులు తాడిశెట్టి వెంకట్రావు జన్మదిన వేడుకలు గుంటూరు జిల్లా లో ఘనంగా జరిగాయి. కార్యకర్తల కోలాహలం, అభిమానుల ఆనందోత్సాహాల నడుమ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పలు రూపాల్లో సేవా కార్యక్రమాలతో పాటు అన్న దానం, పండ్లు పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం పట్టాభి పురం లోని తాడిశెట్టి మురళి మోహన్ ఇంటి వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకలకు ప్రత్తిపాడు నియోజక వర్గ శాసన సభ్యులు బి రామాంజనేయులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్ తో కలిసి ఎంఎల్ఏ జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టాభి పురం లోని వృద్ధుల ఆశ్రమం లో ఏర్పాటు చేసిన అన్న దానం కార్యక్రమం, గోరంట్ల,రెడ్డి పాలెంలోని అనాధ ఆశ్రమాల్లో పండ్లు పంపిణీ, కేక కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రామాంజనేయులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళి మోహన్ మాట్లాడుతూ జనమే జయం - తాడిశెట్టి సోదరులే నిజమని చెప్పడంలో ఏటువంటి సందేహం లేదన్నారు. పదవులు ఉన్నా,లేకున్నా .. కార్యకర్తలకు మేమున్నాం అనే భరోసా ఎప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక పక్షపాతి అయినా తాడిశెట్టి సోదరులు భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో టీడీపీ కూటమి నేతలు అడపా కాశీ విశ్వనాథం, చింతా సుబ్బారావు, ఖజావలి, సీతా మహాలక్ష్మి, సంబరాసు వాసు, అన్నం రాజు సాయిరాం, ముడావత్ శ్రీను నాయక్, శ్రీను, పరసా కోటేశ్వరరావు, పప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## లాలుపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్యం కార్యక్రమాలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామం లో పారిశుద్ధ్యం కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ అభివృద్ధిపై కలసికట్టుగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. మొదట గ్రామంలోని చెరువులను ప్రక్షాళన చేయాలని ఆలోచన చేశారు. చెరువు చుట్టూ పిచ్చి చెట్లను, వ్యర్థాల పూడును తొలగించాలని ఆలోచన చేశారు. ఇదే పద్యంలో గత నాలుగు రోజులుగా ప్రొక్లైన్ తో చెరువుల చుట్టూ ఉన్న ముళ్ళ చెట్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అలాగే చెరువులో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగి%శీ%చే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే మురుగు కాలువల్లో పూడికలు పంచాయతీ సిబ్బందిచే తొలగించే విధంగా చూస్తున్నారు. పనులను కూటమి నేతలు కాటూరి శ్రీనివాసరావు మాస్టారు, గంధం సురేష్, అల్లం సాంబశివరావు పర్యవేక్షిస్తున్నారు. వారికి ఇరు పార్టీ కార్యకర్తలు సహకారం అందిస్తున్నారు. తాగునీరు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాకింగ్ చేయాలంటే సరైన మార్గం లేక ఖాళీగా ఉంటున్నామని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే చెరువు చుట్టూ రంగురంగుల గులాబీ మొక్కలు, క్రోటాన్ మొక్కలు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనా కలసికట్టుగా కూటమి సభ్యులు గ్రామ అభివృద్ధి పై దృష్టి సాధించటం అభినందనీయం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుని అరెస్ట్



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** ఒక యువకుని పై హత్యాయత్నం కేసులో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడారు. విజయవాడ టౌన్ నందలి గుణదల ప్రాంతానికి చెందిన తుళ్లూరి కళ్యాణ్ అలియాస్ సన్నీ మరియు మంగళగిరి మండలం, పెద్దవడ్లపూడి గ్రామానికి చెందిన మెరుగోలు క్రాంతి కుమార్ అను ఇరువురికి గత కొంతకాలం నుండి డబ్బులు విషయంలో మనస్పర్థలు ఉన్నస్యాని తెలిపారు.,నిందితుడైన తుళ్లూరు కళ్యాణ్ ది. 10వ తేదీ రాత్రి సుమారు 9:30 గంటల ప్రాంతంలో విజయవాడ నుండి తన ద్విచక్ర వాహనంపై ముందుగా పథకం ప్రకారం క్రాంతి కుమార్ ను వధించాలని కొబ్బరి బోండాలు నరికే కత్తిని విజయవాడ ఆటోనగర్ నందు కొనుగోలు చేసి క్రాంతి కుమార్ కి ఇవ్వవలసిన డబ్బులు తిరిగి చెల్లిస్తాను అని నమ్మకంగా మాటలు చెప్పాడు.అనంతరం తన బండిపై తీసుకువెళ్లి పెదవడ్లపూడి సమీపంలోని జగనన్న కాలనీ వద్ద నిర్మానుష్యంగా ఉండే ప్రదేశంలోకి తీసుకువెళ్లి, మద్యం తాగాలని మాటల్లోకి దింపి కత్తితో దాడి చేయగా, ఫిర్యాది అయిన క్రాంతి కుమార్ తప్పించుకోగా, తన తల వెనుక భాగాన మరియు మెడ వెనుక భాగంలో కత్తి ఘాట్లు కలిగి తీవ్ర రక్తస్రావం అయ్యాయి. తనను తన బంధువులు ఎన్ఆర్ఐ హాస్పిటల్కు తరలించగా చికిత్స చేసినారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. బాధితుడు అయిన క్రాంతి కుమార్ ఫిర్యాదు పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి నేర విచారణ అనంతరం శుక్రవారం నిందితుడిని ఆత్మకూరు జంక్షన్ సమీపంలో అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరచగా సదరు నిందితునికి 14 రోజుల రిమాండ్ ను మెజిస్ట్రేట్ సురేష్ విధించినారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అమరావతి వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో వ్యవసాయ & పశు సంవర్ధక శాఖా మంత్రిగా భాద్యతలు స్వీకరించిన కింజారపు అచ్చం నాయుడుని ఆయన ఛాంబర్‌లో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మాధవి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి మొక్కను బహుకరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ అచ్చెన్నాయుడు తన పదవికి వన్నె తెచ్చే విధంగా పార్టీని నడిపించారని, ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచించే వ్యక్తి అని, పార్టీ ఏ ఆదేశాలిచ్చినా, చంద్రబాబు ఏ అవకాశమిచ్చినా దానిని సమర్థవంతంగా నిర్వహించారని గళ్ళా మాధవి కొనియాడారు. రాష్ట్రంలో రైతాంగానికి అండగా నిలిచే విధముగా ప్రభుత్వపరంగా సమర్థవంతంగా నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు గళ్ళా మాధవి తెలిపారు.

# నేడు కృష్ణ గోకుల క్షేత్రానికి రానున్న సీఎం చంద్రబాబు

## ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు జిల్లా కలెక్టర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తాడేపల్లి మండలం కొలనుకొండ లోని హరే కృష్ణ గోకుల క్షేత్రంలో అనంత శేష స్థపన కార్యక్రమంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున ఇందుకు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ తుషార్ దూడి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ లతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లకు సంబంధించి ముఖ్యమంత్రి పాల్గొనే పూజా కార్యక్రమ స్థలంతో పాటు సభా స్థలి ప్రాంతాన్ని పరిశీలించారు. భక్తులు , వాలంటీర్లు కూర్చునే గ్యాలరీని పరిశీలించి సూచనలు అందించారు. వాహనాల పార్కింగ్ , బ్యారీకేడ్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లతో పాటు క్రౌడ్ మేనేజ్మెంట్ ను సజావుగా చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమానికి ఎలాంటి అవాంతరం లేకుండా నిరంతర విద్యుచ్ఛక్తి సరఫరా వుండేటట్లు తగు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఫైర్ సేఫ్టీ వాహనాలను సిబ్బందితో పాటు సిద్ధంగా వుంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మేరకు మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేయాలని డియం అండ్ హెచ్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి యం అండ్ హెచ్ డా. విజయలక్ష్మి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాస రెడ్డి , తాడేపల్లి తహశీల్దార్ విజయ కుమార్ , ఆర్ అండ్ బి , విద్యుచ్ఛక్తి , యంటియంసి అధికారులు పాల్గొన్నారు.

# రక్తం తాగుతున్న పరీక్షలు..!

**నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు:** మారుతున్న కాలం.. మారుతున్న పర్యావరణం.. రసాయనాల పంటలు.. సేంద్రియం దూరం కావడం వెరసి మనిషి కూడా రకరకాలుగా ఇబ్బందులు పడుతున్నాడు. ఇందులో ఆరోగ్యం ఒకటి. అనారోగ్యాలకు కారణాలు పెరగడంతో పాటు కొత్త రకాల వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. దీనికి తగ్గట్టుగానే వైద్య విధానంలో సాంకేతికత పెరగడంతో వ్యాధి నిర్ధారణకు పలు రకాల విధానాలు వచ్చాయి. వైద్య విధానంలోనూ.. రక్త పరీక్షల విధానంలోనూ మార్పులు సహజం. అయితే ఈ మార్పులు రోగుల పాలిట గుదిబండగా మారుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో పాటు అయోమయానికి గురిచేస్తున్నాయి.

**రక్తం తాగుతున్న పరీక్షలు..** వైద్య రంగాల్లో కొత్త కొత్త వ్యాధులతో పాటు కొత్త కొత్త రక్త పరీక్షలు. పలు విధానాలలో అందుబాటులోకి రావడం రోగులకు శాపంగా పరిణమిస్తోంది. ఒకవైపు ఆరోగ్యం ఎలా ఉందో తెలియదు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. మానసికంగా, ఆర్థికంగానే కాకుండా అయోమయానికి గురిచేసేలా.. ఆందోళన కలిగించే విధంగా రక్త పరీక్షలు ఉన్నాయి. ఈ రక్త పరీక్షలు రోగుల రక్తంతో పాటూ.. డబ్బునూ పీల్చేస్తున్నాయి.

**నమూనాల ఫలితాల్లో తేడాలు..** వ్యాధి గ్రస్తులను మొదట ఒక ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత వ్యాధి నిర్ధారణ కోసం రక్త పరీక్షలు చేయించి అందుకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ కాకపోయినా మరొక పరీక్ష చేయించాలని, అప్పటివరకు మందులు వాడి వారం తర్వాత రమ్మని చెప్పడం పరిపాటి. దీంతో పేషంట్ కొంత ఊరట కలుగుతుంది. వారం తరువాత అదే హాస్పిటల్ కి వచ్చినా తిరిగి మొదటి నుంచి పరీక్షలు పూర్తిచేసి, కొత్తగా చేయించవలసిన పరీక్ష కోసం మళ్లీ రక్తాన్ని సేకరిస్తున్నారు. మరో వారం సమయం పెడతారు. ఇప్పటికే రెండుసార్లు రక్త పరీక్షలు చేయించిన కానీ రెండు రకాల రిపోర్ట్ రావడంతో రెండుసార్లు డబ్బు ఖర్చు కాగా ఇబ్బంది పడిన పేషంట్ రెండుసార్లు వైవిద్యమైన రిపోర్ట్ రావడంతో కంగుతినడం మొదలవుతుంది. ఇక చేసేది లేక డాక్టర్ నెమ్మదిగా వేరొక ఆసుపత్రికి సిఫార్సు చేస్తారు. అప్పటికే రెండుసార్లు చేయించిన రిపోర్ట్ పూర్తిగా చూసిన కొత్త వైద్యుడు దాన్ని పక్కన పడేస్తాడు. దీంతో తంతు మళ్ళీ మొదటికొచ్చేస్తోంది.

**కొన్నింటికే అనుమతులు..** గుంటూరు జిల్లా పరిధిలో ప్రస్తుతం వున్న రక్త పరీక్షా కేంద్రాల్లో అన్నింటికీ అనుమతులు ఉన్నాయా అంటే అనుమానమే. వీటిని ఏర్పాటు చేసుకోవాలంటే డీఎంహెచ్వో ఆఫీస్ నుంచి అనుమతి ఉండాలి. అనుమతి వుంటే వాటిల్లో సర్టిఫైడ్ పర్సన్ సంబంధిత పరీక్షలను పర్యవేక్షించాలి. వారి సమక్షంలో పరీక్షలు జరగాలి. ఇలా ఎక్కడా జరగడం లేదనే విమర్శలు లేకపోలేదు.

**అర్హతలేని వారితో పరీక్షలు..** జిల్లాఅనుమతుల్లేని రక్త పరీక్ష కేంద్రాలు కొన్నయితే.. వాటిల్లో పనిచేసే సిబ్బందిలో అనర్హులు కొందరుండటం ఆలోచించాల్సిన విషయం. రక్తపరీక్ష కేంద్రాల్లో అర్హత లేని వారితో రక్త పరీక్షలు చేయించడం వంటి చర్యలు వల్ల ఈ మధ్య కాలంలో కొత్త కొత్త వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ ప్రజా ఆరోగ్య విషయంలో జిల్లాకు సంబంధించిన డిఎంహెచ్ వో ఆఫీస్ వర్గాలు రక్తపరీక్ష కేంద్రాలపై తగిన చర్యలు తీసుకోవడం లేదని, అందువల్లే అర్హతలేని వారు సైతం రక్త పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం వంటి విషయాలను చూసిచూడనట్లుగా వదిలేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

### రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో 50వేల ఉద్యోగాల కల్పనకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

సాధిస్తామన్నారు. నాబార్డ్ నిధులతో ఎదురుమొండి బ్రిడ్జి, ఎడ్లంక వంతెన, రోడ్డు నిర్మిస్తామన్నారు. జల జీవన్ నిధులు, ఎంపీ నిధులు, అర్బన్ డెవలప్మెంట్ నిధులు, అమృత్-2 నిధులతో జిల్లాలో రానున్న 30-40 సంవత్సరాలలో పెరిగే జనాభా అవసరాలకు తగిన స్థాయిలో గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి పథకాలు నిర్మిస్తామన్నారు. గన్నవరం నియోజకవర్గంలో కొండల మధ్య నీటి నిల్వ ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజ్ దిగువన పెనమలూరు, అవనిగడ్డ నియోజకవర్గాల్లో మొత్తం ఎనిమిది టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు రెండు బ్యారేజీల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అమరావతి, పోలవరం పూర్తి చేసి, సమర్థ పరిపాలన అందించి, రహదారులు అభివృద్ధి చేస్తే ప్రజలు కూటమికి భవిష్యత్తులో కూడా తిరుగులేని విజయాలు లభిస్తాయన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకూ అప్రతిహాత విజయం తమ కూటమికి లభించిందంటే అందుకు ప్రధాన కారణం ప్రజల సంపూర్ణ సహకారమేనన్నారు. అహంకారాన్ని, అన్యాయాన్ని ప్రజలు సహించరని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. దేశ చరిత్రలో నూరు శాతం స్ట్రైక్ రేట్ సాధించిన ఏకైక పార్టీగా జనసేన గెలుపు సాధించిందన్నారు. అనుభవం కలిగిన చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గ్రహించి తుఫానులాంటి పవన్ కళ్యాణ్ కూటమి ఏర్పాటుకు బాటలు వేయటంతో రాష్ట్ర ప్రజలు కూడా అద్భుతమైన విజయాన్ని అందించారన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో లభించిన అత్యధిక మెజారిటీ బాధ్యత పెంచిందన్నారు. నరకాసుర వధ గావించిన రాష్ట్ర ప్రజలు గ్రామగ్రామాన సంబరాలు చేసుకున్నారన్నారు. తమ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలు, అవినీతి సరిదిద్దుతామన్నారు. గత అక్రమాలు పునరావృతం కాకుండా ప్రతి కార్యకర్త, అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ అక్రమాలను ప్రోత్సహించని నాయకుడని తెలిపారు. తెల్ల కాగితంలాంటి జనసైనికులు ఎలాంటి మరకలు అంటించుకోవద్దన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్య సాధనకు నిధుల సాధనకు కృషి చేస్తామన్నారు. ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఎంపీ బాలశౌరి షటర్ల అభివృద్ధికి నిధులు తెస్తే స్థానిక నాయకులు సహకరించలేదన్నారు. ఎదురుమొండి బ్రిడ్జికి నిధులు తెస్తే ఏంచేశారో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ బాలశౌరి తెచ్చే ప్రతి గ్రాంట్ ద్వారా అభివృద్ధి పనులు చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఏడాది సమయం ఇస్తే నియోజకవర్గంలో రోడ్లు, ఇరిగేషన్, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ తీసుకోవటం తమ అదృష్టం అన్నారు. ఆయన సహకారంతో స్థానిక సంస్థలకు నిధులు, విధులు పునరుద్ధరణతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం వేగవంతం చేస్తామన్నారు. నూతన తాగునీటి చెరువుల తవ్వకానికి ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు భయ విముక్తి, స్వేచ్ఛాయుత వాతావరణం కోసం సమిష్టిగా ఓట్లు వేసి గెలిపించారని, తమ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మచిలీపట్నం జనసేన ఇంచార్జి బండి రామకృష్ణలకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సముచిత ప్రాధాన్యత ఇచ్చేలా తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ ఎమ్మెల్యే లను దుశ్శాలువాలతో సత్కరించి వేదమంత్రాలతో ఆశీస్సులు అందజేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్,యాసం చిట్టిబాబు నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పాత గుంటూరులోని ఆర్ఆర్ మూర్తి వృద్ధులసేవా సంస్థలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం అయిన ఉత్తరా నక్షత్రం సందర్భంగా శుక్రవారం దేగల విశ్వేశ్వర రావు ఆయన శిష్య బృంద, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ చేతుల మీదగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ ప్రసుననాదేవి, రామ్మోహన్ రావు మాట్లాడుతూ వీలైనంతమంది ఆశ్రమంలోని వృద్ధులకు సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.



### మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఐపీఎస్ లపై కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం ఐదుగురిని నిందితులుగా పేర్కొంటూ జగన్ ను ఏ3 గా చూపించారు. రఘురామ కృష్ణంరాజు ఎంపీగా ఉన్న సమయంలో 2021 మే 14న తనపై పోలీసులు హత్యాయత్నం చేశారని, రబ్బర్ బెల్ట్, లాఠీలతో కొట్టారని రఘురామ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసు నమోదు లో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎ3 గా పోలీసులు పేర్కొనగా, ఎ1గా సిఐడి మాజీ డీజీ సునీల్ కుమార్, ఎ2 గా మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ సీతా రామాంజనేయులు, ఎ4 గా విజయ పాల్, ఎ5 గా డాక్టర్ ప్రతిభావతిలను చేర్చారు. వీరితో పాటుగా మరి కొందరి పేర్లు కూడా ఎఫ్ఐఆర్ లో చేర్చినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత జూన్ 11న రఘురామ గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అందులో పూర్తి వివరాలు లేకపోవడంతో మరొకసారి జూలై 11న మెయిల్ ద్వారా ఫిర్యాదును పంపించారు. జగన్మోహన్ రెడ్డి ఒత్తిడి మేరకే తనను అక్రమంగా అరెస్టు చేశారని పేర్కొన్నారు. కస్టడీలో పోలీసులు తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని... బైపాస్ సర్జరీ జరిగిందని చెప్పినా కూడా వినలేదని సూచించారు. తన ఛాతిపై కూర్చొని తనను చంపడానికి ప్రయత్నం చేశారని... ఫోన్ పాస్వర్డ్ చెప్పాలని కొట్టినట్లు ఆరోపించారు. పోలీసుల ఒత్తిడితో తప్పుడు మెడికల్ రిపోర్టులు ఇచ్చారని తెలిపారు. జగన్ ను విమర్శిస్తే చంపుతామని సునీల్ కుమార్ బెదిరించినట్లు సూచించారు. తనను దారుణంగా హింసించి వీడియో తీశారని... ఆ వీడియోను అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డికి చూపించారని రఘురామ వివరించారు.

**రఘురామను ఎందుకు అరెస్టు చేశారంటే...** వైయస్సార్ పార్టీ తరఫున 2019 లో రఘురామకృష్ణంరాజు ఎంపి గా గెలిచారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తప్పుపట్టారు. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పై నేరుగా విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో రఘురామపై సిఐడి పోలీసులు రాజద్రోహం కేసు నమోదు చేశారు. ఏపీ సిఐడి అధికారులు 2021 మే 14 న రఘురామ కృష్ణంరాజును హైదరాబాదులో అరెస్ట్ చేశారు. అనంతరం విచారణకు విజయవాడ తరలించారు. అనంతరం ఆయనకు గుంటూరులో జిజిహెచ్ వైద్య బృందంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ట్రైల్స్ కోర్టులో జడ్జి ముందు హాజరుపరచగా.. పోలీసులు తనను కొట్టారని జడ్జికి గాయాలు చూపించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రఘురామ శరీరంపై కనిపిస్తున్న గాయాలపై కోర్టు నివేదిక కోరింది. మే 18న ఎంపీ రఘురామకు సికింద్రాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య పరీక్షలు చేశారు. మే 19 న ఎంపీ రఘురామ బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. మే 21 న వాడి వేడి వాదనల అనంతరం రఘురామకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఎమ్మెల్యే జీవీ చొరవతో గుండ్లకమ్మ నుండి త్రాగునీరు

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ పట్టణానికి త్రాగునీరు అందించే సింగర చెరువు అడుగంటడంతో చెరువుని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ చెరువులో నీరు అడుగంటడంతో కేవలం మరో 15 రోజులు మాత్రమే నీరు వస్తాయని, ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచనల మేరకు గుండ్లకమ్మ నది నుండి త్రాగునీటిని సరఫరా చేసి యధావిధిగా పట్టణానికి నీటి సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణానికి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీరు డెడ్ స్టోరేజ్ లో ఉండటం వలన నేటి విడుదల ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. ఎగువ కురిసిన వర్షాలకు ఆల్మట్టి డ్యాం నుండి శ్రీశైలం డ్యామ్, నాగార్జునసాగర్ డ్యామ్ లకు నీటి విడుదల కొంత ఆలస్యం అయ్యేటట్టు ఉందని, వినకొండకు దగ్గరగా చీకటిగల పాలెం అండర్ రోడ్డు వద్ద గుండ్లకమ్మ నది నుండి తాగునీటినీ వినుకొండ పట్టణానికి సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. గుండ్లకమ్మ నది నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టణంలోని సింగర చెరువు ఫిల్టర్ బెడ్ల వద్ద డంపింగ్ చేసి నీటిని శుద్ధపరచి స్వచ్ఛమైన త్రాగునీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు త్రాగునీటి విషయంలో ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సకాలంలో త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ పట్టణముతో పాటు పల్నాడు జిల్లాలో నెలకొన్న త్రాగునీటి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడుల దృష్టికి తీసుకువెళ్లేమని, కృష్ణా రివర్ బోర్డు తో చర్చించి త్వరలో నాగార్జునసాగర్ కుడి కాలువకు త్రాగునీరు విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మునిసిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డిఈ వెంకయ్య, టిడిపి నాయకులు పీవీ. సురేష్ బాబు, షమీంఖాన్, పువ్వాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు ఫిర్యాదు ఇవ్వకపోతే చర్యలు తీసుకోరా..? పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా పుస్తకాల ధరలు విక్రయిస్తుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా..? పేదవాడికి కష్టమైనా, భారమైనా చెప్పినంత కట్టవలసిందేనా..? ఇలా ఎన్నాళ్లు..? వ్యవస్థ మారదా..? అధికారుల్లో మార్పు రాదా..? నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏంటి..? అలాంటి పాఠశాల నుంచి అధికారులకు మామూళ్ళు అందుతున్నాయా..? లేక ఆ పాఠశాలల యాజమాన్యాల ఒత్తిడికి గురవుతున్నారా..? మండల అధికారులేనా లేక జిల్లా అధికారులు కూడా నిద్రపోతున్నారా..? లాంటి అనుమానాలు, ప్రశ్నలు ఎన్నో ఏళ్ల ఉత్పన్నమవుతున్నా సమాధానాలు మాత్రం దొరకటం లేదు.




# ఫిర్యాదు ఇవ్వరు - చర్యలు తీసుకోరు




- తల్లిదండ్రుల ఆవేదనను పట్టించుకునేదెవరు..?
- ఫీజులు, పుస్తకాల ధరలు నియంత్రించేదెవరు..?
- అధికారులు పనిచేస్తుంది ఎవరికోసం..?

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాల పేరుతో తల్లితండ్రుల వద్ద నుండి అధిక డబ్బును వసూలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే.ఇది ఈరోజు నుండి కాదు కొన్నేళ్లుగా ఇలా దోపిడీ జరుగుతున్నా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదు. ఎవరైనా తల్లిదండ్రులు ఆయా పాఠశాలల్లో ఫీజులు లేదా పుస్తకాల ధరలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే తాము విచారించి చర్యలు తీసుకుంటామని మాత్రమే చెప్తున్నారు. అంతేగాని వారు ఆకస్మిక తనిఖీలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకున్నట్టు ఎప్పుడూ లేదు. నిబంధన అతిక్రమించి పాఠశాల ఆవరణంలోనే బహిరంగంగా పుస్తకాలు, యూనిఫాంలు ఇతర పాఠ్యాంశ సామాగ్రి విక్రయిస్తున్నా అధికారులకు కనిపించడం లేదంటే ఆశ్చర్యంగా ఉంది. ఎల్‌కేజీ నుంచి టెన్త్ క్లాస్ వరకు ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించాలని నిబంధన ఉన్న ఏ పాఠశాలలో కూడా అవి కనిపించవు. మండల అధికారి పరిధిలో ఎన్ని ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఉన్నాయి..? నిబంధనలకు అనుగుణంగా అవి నడుచుకుంటున్నాయా.. లేదా? విద్యార్థులకు అందించాల్సిన కనీస మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాయా.. లేదా ? అనేది ఎప్పటికప్పుడు ఆయా పాఠశాలలను తనిఖీ చేసి నిర్ధారించుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిపై చర్యలు తీసుకునేలా చేయాలి. ఇప్పటివరకు అలాంటి సంఘటన జరిగిన దాఖలాలు లేవు మరి ఇప్పుడైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# అన్నదానం చేసిన విశ్రాంత ఉద్యోగులు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం భవన ఆవరణలో శుక్రవారం కీర్తిశేషులు పంచుమర్తి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం ధర్మపత్ని కృష్ణకుమారి,కుమారుడు కోడలు యశ్వంత్,లక్ష్మీ ప్రసన్న ల సహాయ సహకారంతో విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు అవ్వారు కోటేశ్వరరావు,పద్మావతి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీవి రమణ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పలు సేవా కార్యక్రమాలను చూడడం జరిగిందని వాటిలో అంగన్వాడి కేంద్రాలకు ఫ్యాన్లు, బీరువాలు, రైస్ కుక్కర్లు, చిన్నారులకు భోజన ప్లేట్లు, పుస్తకాలు తదితర వస్తువులు అందజేస్తున్నారని అన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నటువంటి సంఘ సభ్యులను అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు.అనంతరం సంఘ కార్యదర్శి భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి ఇటువంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నామని దీనికి ప్రతి ఒక్క సభ్యులు తమ సహాయ,సహకారాలు అందజేస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె కృష్ణమూర్తి, ఎంవి శర్మ, బి సుందర్రావు,వై వి సుబ్బయ్య శర్మ, శాస్త్రి,జి నాగేంద్రుడు,ఏ రామలింగేశ్వర రావు, సిహెచ్ రఘు, దుబ్బల దాసు, రాఘవయ్య శంకరరావు, దీక్షితులు, జి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా పారిశుధ్య పనులు




**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు మండలంలోని మృత్యుంజయ పురం గ్రామంలో టిడిపి నాయకులు పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు తెలిపారు. గ్రామ కూడలిలో, డ్రైనేజీలను పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రపరిచి మురుగు పారుదలకు ఇబ్బంది లేకుండా దోమా లు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం గ్రామ దేవత శ్రీ దేశమ్మ తల్లికి పొంగళ్ళు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75త్యాళ్లూరు గ్రామదేవత శ్రీదేశమ్మతల్లి పొంగళ్ళు 14వ తేది ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి తెలిపారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో రెండవ ఆదివారం అమ్మవారికి ఉత్సవం జరుగుతుంది.శుక్రవారం నుండి ఐదుపూటలా జలబిందెలతో చిన్నలు పెద్దలు మహిళలు వారుపోస్తారు. ఆదివారం ఉదయం గ్రామ ఉమ్మడి పొంగలి,,పెదకాపు పొంగలి చేసి అమ్మవారికి నివేదన చేస్తారు.అనంతరం భక్తుల మొక్కుబడులు చెల్లించడానికి సామూహికంగా మేళతాళాలతో ప్రభను కట్టుకుని మహిళలు సాంప్రదాయ పద్ధతిలో నైవేద్యాలు (బోనాలు )సమర్పిస్తారు.సాయంత్రం జాతరలో పోతులను సమర్పించి సామూహిక అన్నసంతర్పణ చేస్తారు.గ్రామాన్ని ,ప్రజలను పాడిపంటలతో కాచి కాపాడే కొంగుబంగారుతల్లి శ్రీదేశమ్మతల్లికి ఎడాడికోమారు ఉత్సవాలు ఘనంగా జరుపుతారు.

## విద్యుత్ శాఖా మంత్రిని కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ శుక్రవారం సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అచ్చంపేట, క్రోసూరు మండలాల్లోని రైతుల వ్యవసాయ సంబంధిత విద్యుత్ కనెక్షన్లు, సమస్యల గురించి మరియు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లోని విద్యుత్ సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## జడ్పీ హైస్కూల్‌కు సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాల బహుకరణ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అర్తిమల్ల రమేష్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను స్కూలు హెచ్‌ఎం కి బహుకరించడం జరిగినది. ఈ సందర్భంగా అత్తిమల రమేష్ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు నెల్లూరు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖా మంత్రిని కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శుక్రవారం సచివాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నారు. అర్హులైన రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను అందజేయాలని కోరారు. ఉచిత విద్యుత్తు మోటార్ల కనెక్షన్లను అందించాలని సూచించారు. వ్యవసాయ పెట్టుబడుల కింద ప్రతి రైతుకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై ముందుచూపుతో వివిధ శాఖల మంత్రులను కలుస్తున్న పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా కాగితపు సంచుల దినోత్సవం



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గంటా నాగేశ్వరావు మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుండే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వాడకం వల్ల వచ్చే అనర్థాన్ని తెలియజేయాలని దాంతోపాటు కాగితపు సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ప్లాస్టిక్ కవర్లకు బదులు కాగితపు సంచులు వినియోగిద్దాం ప్రకృతి పరిరక్షణలో భాగంగా మన వంతు బాధ్యతను నెరవేరుద్దాం అని విద్యార్థులను, గ్రామస్తులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే కాగితపు సంచులను తయారు చేయించి వాటిని ప్రదర్శిస్తూ' సే నో టు ప్లాస్టిక్' అండ్ "ఎస్ టు పేపర్' అన్న నినాదాలతో గ్రామంలో చిన్న ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన తనూజ



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.తనూజ ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ప్రతిభ కనపరచి రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం(ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో సీటు సాధించినట్లు హెచ్ఎం డాక్టర్ ఎ.శ్రీనివాస రెడ్డి శుక్రవారం తెలిపారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో కూడా తన ప్రతిభతో 563 మార్కులు సాధించి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధమ స్థానంలో నిలిచింది.ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన తనూజాను, హెచ్ఎం డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి పీసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## హెల్మెట్ ధరించండి - ప్రమాదాలను నివారించండి

**ప్యానల్ న్యాయవాది ఆకుల నాగార్జున**



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశాల ప్రకారం, సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ చల్లా నాగ శ్రీనివాసరావు సూచనల మేరకు మోటార్ వాహనాల ప్రమాదాల నివారణ మరియు హెల్మెట్ ధరించడం అంశం పై క్రోసూరులో గల మసీదు సెంటర్ లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది ఆకుల నాగార్జున మాట్లాడుతూ " హెల్మెట్ విరివిగా ధరించి ప్రమాదాలు నివారించాలి అని తెలిపారు. అదేవిధంగా మోటార్ వెహికిల్ చట్టం - 1988 లో పలు నేరాలు మరియు వాటి జరిమానాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి రాంబాబు మాట్లాడుతూ" ప్రతి రోజూ నూతనంగా మూడు వేల వాహనాలు మన దేశంలో వాడుకలో కు వస్తున్నాయి, దాని వల్ల ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉంది దాని వల్ల రోడ్డు భద్రతా పాటించాలని సూచించారు, అదే విధంగా మైనర్ డ్రైవింగ్, లైసెన్స్, అధిక లోడు లాంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో క్రోసూరు సబ్ ఇన్ స్పెక్టర్ షేక్ షఫి, పారా లీగల్ వాలంటీర్లు షేక్ ఖాజావలి, షేక్ ముబారక్ కోర్టు కానిస్టేబుల్ నాగార్జున, స్థానిక ప్రజానికం పాల్గొన్నారు

# రాష్ట్రంలో తెదేపా నెలరోజుల పరిపాలన అద్భుతం

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి**



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** లినరసరావుపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నెలరోజుల చంద్రబాబు నాయుడు పరిపాలన అద్భుతమని కొనియాడారు.పరిపాలన మొదలు పెట్టిన వెంటనే అవ్వ తాతలకు ఇచ్చిన హామీ మేరకు 3000 రూపాయల పెన్షన్ ని 4000 వేల రూపాయలకు పెంచి అవ్వ తాతల గుండెలలో పెద్ద కొడుకుగా నిలిచారన్నారు.వాలంటీర్స్ లేకుండా పెన్షన్ పంపిణీ సాధ్యం కాదన్న గత పాలకుల మాటలను, సచివాలయ ఉద్యోగుల ద్వారా మొదటి తారీకునే పెన్షన్ల పంపిణీ చేసి సుసాధ్యం అని నిరూపించారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన అనేక రంగాల కార్మికుల కుటుంబాలలో సంతోషాన్ని నింపారన్నారు.ఒక దార్శనికుడు అధికారం చేపట్టడంతో గతంలో రాష్ట్రం వీడి వెళ్లిపోయిన అనేకమంది మరల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారన్నాడు.విభజన హామీల లో భాగంగా ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలపై సయోధ్య కుదుర్చుకునేందుకు తెలంగాణ ముఖ్యమంత్రితో సమావేశమై మరొక అడుగు ముందుకువేశా రన్నారు. పోలవరంలో జరిగినటువంటి అవకతవకలపై ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసి దానిలోని లోపాలను రాష్ట్ర ప్రజలకు వివరించారన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేటందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. పట్టిసీమ నీటిని కృష్ణమ్మ చెంతకు తీసుకువచ్చి రైతాంగానికి నీటి కష్టాలను తీర్చిస్తున్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16347 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారన్నారు.అదేవిధంగా గత 5 సంవత్సరాల నుండి రాజధాని లేని రాష్ట్రంగా చెప్పుకుంటున్న రాష్ట్రానికి ,"అమరావతి" రాజధాని అంటూ రాజధాని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో గాడి తప్పిన పాలనను సక్రమార్గంలో పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.ఈ విధంగా గడిచిన 30 రోజుల పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ పాలన సాగిస్తున్నారన్నారు.

# ఘనంగా టీడీపీ యువనాయకులు అజిత్ జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలతో అజిత్ స్ఫూర్తిని నింపుతున్నారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** సింగ్ అజిత్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నియోజక వర్గంలో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సింగ్ అజిత్‌కుమార్ స్ఫూర్తిని చాటారని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. గురువారం రాత్రి టీడీపీ యువనాయకులు, అజిత్ ఫౌండేషన్ చైర్మన్ సింగ్ అజిత్ కుమార్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యక్రమంలో జన్మదిన కేక్‌ను ప్రత్తిపాటి కట్ చేసి అజిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ యవత సేవా మార్గం అలవర్చు కోవాలని సూచించారు. సింగాజిత్ కుమార్ చిలకలూరిపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని కృషి చేశారన్నారు. వినాయకుని విగ్రహాలు నియోజకవర్గంలో ఉచితంగా వినాయక చవితికి అందజేశారని తెలిపారు. చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అండగా నిలిచి చదువుకు ఆర్థిక పరిస్థితులు అడ్డు కాకూడదు అని చదువుకునే విద్యార్థులకు తన వంతు ఆర్థిక సాయం చేస్తున్నారని తెలిపారు.అజిత్ చేపట్టిన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అనంతరం 35 మంది యువకులు రక్తదానం చేశారు. పట్టణంలోని ప్రశాంతి వృద్దుల ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం, నిత్యావసర వస్తువులు అందజేశారు. గణపవరం తులసి వృద్ధుల అశ్రమంలో అన్నదానం నిర్వహించారు. నాదెండ్ల మండలం కనపర్రు నైస్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించటం పాటు సాయంత్రం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, తేళ్ల సుబ్బారావు, బీమవరపు సుబ్బారావు, ఎస్ ఎస్ సుభాని, కుల్లి చినబాబు, పిల్లి కోటి, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

మాచవరం మేజర్ న్యూస్ : మాచవరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత..33కేవి లైను మరమ్మతులు కారణంగా పల్నాడు జిల్లా మాచవరం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడును, అని వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని కోరుచున్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే . పెద్ద మస్తాన్ శుక్రవారం తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన కోరారు. ఈనెల రెండో శనివారం ఇలాంటి మరమతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన అన్నారు.

## మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ నిలిపివేత

వినుకొండ మేజర్ న్యూస్:-పట్టణము,పరిసరప్రాంతాలలో నేడు వినుకొండ 33 కెవి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ నిలిపేయడం జరుగుతుందని ఏఈ తెలియజేశారు. టౌన్ ఎస్ఎస్-1,ఎస్ఎస్-2,ఎస్ఎస్-3 పరిధిలోని అన్ని ఏరియా లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగు తుంది. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# స్కిల్ హబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో స్కిల్ హబ్ ఆధ్వర్యంలో డోమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్స్‌లో 90 రోజుల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకొన్న వారికి సర్టిఫికెట్స్ పంపిణి చేయటం జరిగింది.. ఈ కార్యక్రమం లో ముఖ్య అధితిగా పాల్గొన్న గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వి. కృష్ణ రెడ్డి చేతుల మీదుగా 19 మంది విద్యార్థులకు పీఎంకేవీవై కిట్స్ మరియు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్స్ గవర్నమెంట్ ఉద్యోగాలు, ప్రైవేట్ ఉద్యోగాలు మరియు భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుంది అని ఆయన తెలిపారు. స్కిల్ హబ్ ఇంచార్జి పి. శ్రీకాంత్ మాట్లాడుతూ 4వ బ్యాచ్ విజయవంతం గా పూర్తి చేసుకొని 5వ బ్యాచ్ కి అడ్మిషన్స్ జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్



వెంకట నర్సయ్య, బాబురావు, ట్రైనర్ మస్తాన్, జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం జిల్లా లీగల్ అడ్వైసర్ ఆవులమంద కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ల్రో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరవింద బాబు

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



చదువుతో మాత్రమే పేదల జీవితాల్లో వెలుగులు సాకారమవుతాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అన్నారు. ఈ మేరకు రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలనేది మా ప్రథమ కర్తవ్యం అన్నారు.విద్యా వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేశారని,భవిష్యత్తులో విద్యా వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గతంలో డిజిటల్ క్లాస్ రూమ్స్,వర్చువల్ క్లాస్ రూమ్స్,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లాంటి వ్యవస్థతో విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకొస్తే.. జగన్ రెడ్డి మొత్తాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు.అధికారంలోకి రాగానే విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రతి విద్యార్థికి పుస్తకాలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.అనంతరం స్కూల్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి,అనంతరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల పై స్థానిక నాయకులతో చర్చించారు.గ్రామంలో అభివృద్ధి పనులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## సుబ్బరాయ శ్రేష్ఠి 67వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణదేవరాయలు



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

నరసరావుపేట స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో కీర్తిశేషులు శ్రీ నాగసరపు సుబ్బరాయ శ్రేష్టి 67 వ వర్ధంతి సంస్కరణ సభ కార్యక్రమాలలో పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసారపు గుప్తా, బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సయ్యద్ జిలాని, పెనుగొండ వెంకటేశ్వర్లు మరియు కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఏడుగురు విద్యార్థులు

**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని పిన్నెల్లి, మొర్జంపాడు , మాచవరం ,జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు మాచవరం ఎంఈఓ 2 డి.శ్రీధర్ తెలిపారు. పిన్నెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి షేక్ ఎండి ఫరూక్ నూజివీడు, షేక్. ఎన్. జానీ భాష ఒంగోలు, మోర్జంపాడు హై స్కూల్ నుండి కోట హారిక, గుండా యమున, నూ జి వి డు, యారం కృష్ణ చైతన్య, గుణపటి నవ్య, ఒంగోలు, మాచవరం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల నుండి దే రంగుల యామని నూజివీడు ట్రి పుల్ ఐ టీ కి ఎంపికైనట్లు అయన తెలిపారు. విద్యార్థులు ఎంపీ స్థావటానికి పూజించేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలను ఎంఈఓ 2 శ్రీధర్ తెలిపారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**నూజెండ్ల మేజర్ న్యూస్:** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి రమణమ్మ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరమ్మ, DWSC-HRD కన్సల్టెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శి చెన్నారావు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య పాల్గొన్నారు.

# మంచినీటి చెరువు ఆక్రమణల పై ఎమ్మెల్యే చదలవాడ ఆగ్రహం





**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హెచ్చరించారు. ఈ మేరకు రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు మంచినీటి ట్యాంక్ అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా నల్లగార్లపాడు గ్రామంలో పర్యటించారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంచినీటి చెరువును పరిశీలించారు.మంచినీటి చెరువులో తూటుకాడ విపరీతంగా పెరిగిపోవడం,మంచినీటి చెరువును ఆక్రమించి షెడ్లు నిర్మించుకొని పశువుల కొట్టాలుగా ఉపయోగించుకోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యను పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాసరావుకు వివరించి ఆక్రమణలను చూస్తూ ఊరుకోవడం పై మండిపడ్డారు.తక్షణమే మంచినీటి చెరువును ఆక్రమించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని మంచినీటి చెరువును కాపాడాలన్నారు.మూడు గ్రామాల ప్రజలు తాగునీటి కోసం వినియోగించే చెరువు అభివృద్ధి పనులలో నాణ్యతాలోపం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.డంపింగ్ యార్డులో వేయవలసిన చెత్తను స్మశానవాటికలో వేయడమేంటని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే స్మశానాన్ని శుభ్రపరచి డంపింగ్ యార్డులో మాత్రమే చెత్తను పోయించాలన్నారు. అనంతరం మంచినీటి ట్యాంకులలో నీరు పూర్తిగా కలుషితమై ఉండడాన్ని ప్రశ్నించారు. మంచినీటి పై పాచిపేరుకు పోయిందని, తక్షణమే బాగు చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి పై గ్రామస్తులంతా దృష్టిసారించాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు రక్షిత మంచినీరు అందించడంలో విఫలమైందని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి.. గ్రామాభివృద్ధికి అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ హామీ ఇచ్చారు.

# పాఠశాలకు హాజరుకాని పిల్లలను పర్యవేక్షించాలి : బత్తుల పద్మావతి

**శావల్యాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల,పొట్లూరు అంగన్వాడీ కేంద్రాలను,వినుకొండ మున్సిపాలిటీలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయములో శుక్రవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనికీలో భాగంగా మొదటిగా పొట్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పిల్లలకోసం వండిన ఆహారాన్ని పరిశీలించి,పిల్లలకు ఆహారాన్ని వడ్డన చేసారు.పాఠశాలను మానివేసిన పిల్లల జాబితా గుర్తించుట,బాల్య వివాహాల నిర్మూలన అంశంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది తీసుకోవలసిన చర్యలు గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి కేంద్రమునకు సంబంధించి పలు రికార్డులను మౌలిక వసతులను కమిషన్ సభ్యులు పద్మావతి నిశితంగా పరిశీలించారు.కస్తూరి భా గాంధీ బాలిక విద్యాలయము జిల్లా పరిషత్ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి,క్షేత్రస్థాయిలోనే అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో విద్యార్థులను మళ్ళీ పాఠశాలలో చేరేలా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండి తన పొరుగువారితో జాగ్రత్తగా మసులు కోవాలన్నారు. బాలల హక్కులను వివరించి 1098,100 టోల్ ఫ్రీ నెంబర్లు నంబర్లపై ప్రతి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా టోల్ ఫ్రీ నంబర్లు పాఠశాల గోడలపై ఉంచాలని, కంప్లైంట్ బాక్సులు పాఠశాల ఆవరణలో ఉంచి పిల్లల నుండి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని చెప్పారు.తదుపరి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు.దేశనాయకుల చిత్ర పటాలను గోడలపై ఉంచాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా సాధికారిత అధికారిణి కె ఉమారాణి,ప్రాజెక్ట్ అధికారిణి ఏం అనురాధ,సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.



# ఓటింగ్ విధానం పై విద్యార్థినులకు అవగాహన





- గుడ్ షెఫర్డ్ స్కూల్లో ఎస్.పి.ఎల్ ఎలక్షన్లు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుడ్ షెఫర్డ్ హైస్కూల్ నందు స్కూల్ యాజమాన్యం శుక్రవారం ఎస్ పి ఎల్ ఎన్నికలు జరిపారు.స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటింగ్ పట్ల అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించి తద్వారా ఓటింగ్,ఎన్నికల విధానం వివరించారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే,ఎంపీ స్థానాలకు ఓటర్లు ఓటు హక్కును ఎలా వినియోగించుకుంటారో ఆ విధంగా బ్యాలెట్ పేపర్లు, ఏజెంట్లు, డైరెక్ట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ పై స్వస్తికతో ఓటు ముద్ర అంశాలన్నీ కళ్ళకు కట్టినట్టుగా విద్యార్థులకు ఎస్ పి ఎల్ ఎన్నికల ద్వారా అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొన్నారు. నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ డీజీపీ ని కలిసిన “పెన్” జర్నలిస్ట్స్ సంఘ నేతలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పత్రికా స్వేచ్ఛకు పెద్దపీట వేయాలని, స్వేచ్ఛాయుత జర్నలిజానికి దోహదపడాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (పెన్) సంఘ నేతలు ఆంధ్రప్రదేశ్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ( డీజీపీ) ద్వారకా తిరుమలరావును కోరారు. గురువారం ఏపీ డీజీపీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా “పెన్” రాష్ట్ర సంఘ అద్యక్షులు, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ కార్యదర్శి బడే ప్రభాకర్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత జర్నలిజానికి పోలీస్ శాఖాపరంగా కృషీ చేయాలని కోరారు. డీజీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో “పెన్” జర్నలిస్ట్స్ సంఘ అడ్వైజర్ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర సంఘ కార్యదర్శి బద్దం సుమలత, ట్రెజరర్ టీవీ రంగారావు, అర్బన్ కార్యదర్శి గోలీ శివకుమార్ తదితరులున్నారు.

## విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్, సదరన్ డెన్మార్క్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు



**తుళ్లూరు మేజర్ న్యూస్:** స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్, విఐటి -ఏపి విద్యాలయం మరియు యూనివర్శిటీ ఆఫ్ సదరన్ డెన్మార్క్ సంయుక్తంగా ఆధ్వర్యంలో అధునాతన నానోమెటీరియల్స్ మరియు అప్లికేషన్స్ పై రెండవ అంతర్జాతీయ సదస్సును వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు . ఈ సదస్సును స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్, విఐటి -ఏపి విశ్వవిద్యాలయం మరియు ఇండియానా యూనివర్సిటీ-పర్డ్యూ యూనివర్సిటీ ఇండియానాపోలిస్ సంయుక్తంగా 2022లో ప్రారంభించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి మాట్లాడుతూ భారతదేశం వికసిత్ భారత్‌గా మారాలంటే, మనం ఎక్కువ కాగితాలపై కాకుండా మరిన్ని ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని, బలమైన సహకారం ఉన్నప్పుడేఇదిసాధ్యమవుతుందని ఆయన వివరించారు. సంస్థలు మరియు సంస్థలోని ఇతర విభాగాలమధ్య సమన్వయంతో కూడిన సహకారం ఎంతో అవసరమని తెలియచేసారు. విఐటి - ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా౹౹ఎ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు మరియు విద్యార్థులకు వారి పరిశోధన కార్యకమాలకు విశ్వవిద్యాలయం ఎంతో సహకారాన్ని అందిస్తుందని తెలియచేసారు. విశ్వవిద్యాలయం నూతన ఆవిష్కరణలు మరియు పరిశోధనలను నిర్వహించడానికి సీడ్ గ్రాంట్‌లను అందిస్తుందని తెలియచేసారు. ప్రతి సంవత్సరం అధ్యాపకులు మరియు రీసెర్చ్ స్కాలర్‌లు రూపొందించే పరిశోధన ప్రచురణలు మరియు పేటెంట్‌లతో విఐటి - ఏపి విశ్వవిద్యాలయం పరిశోధన రంగంలో సాధిస్తున్న ప్రగతిని వివరించారు. విఐటి - ఏపి విశ్వవిద్యాలయం గత రెండు సంవత్సరాలుగా అవుట్ లుక్ మాగజీన్ ర్యాంకింగ్స్ లో భారతదేశంలో ఎమర్జింగ్ స్టేట్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కేటగిరీలో మొదటి స్థానంలో నిలుస్తుందని తెలియచేసారు. విఐటి - ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా౹౹ఎ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ విఐటి -ఏపి విశ్వవిద్యాలయం భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నవిశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తించబడిందని తెలియచేసారు. మొదటి ఐసిఏఎన్ అంతర్జాతీయ సదస్సు 2022 సంవత్సరంలో నిర్వహించటం మరియు అది విజయవంతం కావడం గురించి కూడా ప్రస్తావించారు, ఈ సదస్సులో భారతదేశం మరియు ప్రపంచం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఔత్సాహికులు పాల్గొని అకడమిక్ ఎక్స్ఛేంజ్ మరియు పరిశోధన సహకారాన్ని కొనసాగించడంలో సహాయపడుతుందని తెలియచేసారు. రెండవ ఐసిఏఎన్ 2024 నిర్వహించినందుకు స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ విభాగాన్ని అభినందించారు.ప్రొఫెసర్ ఎస్ . శ్రీనివాస్ (డీన్-స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్) మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ యొక్క ముఖ్య లక్ష్యాలను వివరించారు. ప్రపంచ నలుమూలల నుండి ఈ సదస్సుకు హాజరయిన ఔత్సాహికులకు, వక్తలకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌కే మూర్తి (ఎమిరిటస్ ప్రొఫెసర్), సంధ్యా సదానందన్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్), ప్రొఫెసర్ రజనీకాంత్ (అసోసియేట్ డీన్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్), విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌లో “డార్లింగ్” సినిమా యూనిట్ సందడి





గుంటూరు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం సినీహీరో ప్రియదర్శి తన ‘డార్లింగ్” సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సందడి చేశారు. కార్యక్రమంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ నభా నటేష్, దర్శకుడు అశ్విన్ రామ్, ఇతర సినిమా సిబ్బంది పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్స్‌పై కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు నిర్మించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో ప్రియదర్శి మాట్లాడుతూ విద్యార్థులే నా బలగమని పేర్కొన్నారు. ఈ నెల 19న సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ డార్లింగ్ సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ చిత్రాన్ని స్ప్లిట్ పర్సనాలిటీ అనే డిజార్డర్‌ను ఆధారంగా చేసుకుని రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించామన్నారు. ఈ సినిమాలో రొమాంటిక్ కామెడీ, యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమాకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహించగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా వివేక్ సాగర్, డీవోపీ నరేష్ రామదురై, ఎడిటర్‌గా ప్రదీప్ ఈ రాఘవ్ పనిచేశారని తెలిపారు. సినిమా హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమానని తెలియజేసారు.

ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని వెల్లడించారు. అనంతరం డార్లింగ్ సినిమా యూనిట్ బృందాన్ని విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించి చిత్రం అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్స విభాగంలో ప్రైవేట్ ల్యాబ్ టెక్నిషియన్ దందా..

- **ప్రభుత్వాసుపత్రిలో అర్ధరాత్రి తనిఖీలు**
- **బయటపడ్డ ఈ సి జి టెక్నిషియన్ ల పనితీరు**
- **అర్ధరాత్రి నుంచి కనపడని సిబ్బంది**
- **అత్యవసర చికిత్స విభాగంలో ప్రైవేట్ ల్యాబ్ టెక్నిషియన్ దందా.. పోలీసులకు అప్పగింత**




**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** రోగులు వారి సహాయకుల ఫిర్యాదుల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం సూర్య మెడికల్ విలేకరికి తెలిపారు. రాత్రి 11 గంటల నుంచి ఒంటి గంట వరకు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగాలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో డొల్లతనం కనిపించిన చోట వైద్యులకు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్యాజువాల్టి రిజిస్ట్రేషన్ కేంద్రం వద్ద ఒకరు మాత్రమే గుత్తేదారుని ఉద్యోగి పని చేస్తున్నారని చెప్పారు. రోగుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా మరొకరిని నియమించాలని ఆదేశించిన గుత్తెదారుడు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. అర్ధరాత్రి తనకు ఫోన్ చేసి సిబ్బంది పని చేయడం లేదని ఫిర్యాదులు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా గమనించి మరొకరిని సిబ్బంది ని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గత ఆరు ఏడు నెలల నుంచి ఈ సి జి టెక్నిషియాన్ రాత్రి పూట ఒకరు మాత్రమే పని చేస్తున్నారని మరొకరు అర్ధరాత్రి నుంచి విధులకు డుమ్మా కొడుతున్నట్లు పరిశీలన లో వెల్లడైయిందని అన్నారు. ఈ సి జి రీల్స్ లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రతిరోజూ ఈ సి జి రోల్స్ ఎవరూ ఇస్తున్నారు.. ఇండెంట్ ఎవరు ఇస్తున్నారు.. ఎవరీ ద్వారా తీసుకుంటున్నారు అనే అంశాలపై విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఈ సి జి రోల్స్ బయటకు తీసుకుని వెళ్లి దందా చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై వెంటనే విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. డి ఏ పి వైద్యుడు లేకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు సేవలు ఎవరు ఇస్తారు.. పీజీ లపై వదిలితే రోగుల పరిస్థితి ఏమిటని గంట తర్వాత వచ్చిన డి ఏ పి వైద్యుడ్ని ఆయన ప్రశ్నించారు. అత్యవసర చికిత్స విభాగం లో అనధికారికంగా తిరుగుతున్న ల్యాబ్ టెక్నిషియాన్ ను గమనించినట్లు ఆయన చెప్పారు. అమాయక రోగుల వద్ద ల్యాబ్ పరీక్షల పేరిట ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని రోగుల సహాయకులు ఫిర్యాదు చేసారని తెలిపారు. ల్యాబ్ టెక్నిషియన్ వద్ద వ్యక్యూ టైనర్స్ ఉండటం తో వెంటనే గమనించి ఔట్ పోస్ట్ పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. ట్రయిల్ రన్ లో ఉన్న సిటీ స్కాన్ మిషన్ ను ఆయన పరిశీలించారు. సర్వీస్ ఇంజనీర్ తో మాట్లాడి వెంటనే రోగులకు అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్ర గ్రామీణ భివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ఆసుపత్రిని తనిఖీ చేస్తారని మిషన్ ను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆధునిక కేర్ యూనిట్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్రాంత ఉద్యోగి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

## మీ అందరి రుణం తీర్చుకుంటా.....కృతజ్ఞతాయాత్రలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్..



**తుళ్లూరు మేజర్ న్యూస్..** రాజధాని ప్రాంతా ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం తన నియోజకవర్గంలోని ప్రజలను కలిసి కృతజ్ఞత తెలిపేందుకు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలో పర్యటించారు .ప్రతి వీధిలోకి వెళ్లి నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. మందడం వెలగపూడి గ్రామాలలో కూడా శ్రావణ్ కుమార్ ప్రజలకు చేరువై ఆప్యాయంగా ఆత్మీయంగా పలకరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో తుళ్లూరు మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చిందని మీ అందరి రుణం తీర్చుకుంటానని అన్నారు .స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకుని వచ్చారు. తుళ్లూరు గ్రామంలోని యాదవ కులానికి చెందిన యువకుడ్ని అన్యాయంగా కొంతమంది దాడి చేసిన విషయాన్ని టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సదాశివరావు మండల బీసీ సెల్ లక్ష్మీనారాయణ గుమ్మ, ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు ఎవరికైనా అన్యాయం జరిగితే సహించేది లేదని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దనేకుల వెంకట సుబ్బారావు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జొన్నలగడ్డ కిరణ్ కుమా,ర్ బండ్ల పట్టాభి రామయ్య, జమ్ముల అనిల్ ,బెల్లంకొండ నరసింహారావు ,బండ్ల సూరిబాబు, అబ్బూరి తిరుపతిరావు, అమరావతి దళిత జేఏసీ నాయకులు పులి చిన్న ,జనసేన మండల అధ్యక్షుడు ఎర్ర గోపు నాగరాజు, ,బిజెపి తాడికొండ నియోజకవర్గ కంతేటి బ్రహ్మయ్య తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు ఆయన వెంట పాల్గొన్నారు



నియోజకవర్గంలో రూ.5.24కోట్లతో...

# డ్రైనేజీలు, పంట కాలువల మరమ్మత్తులు



## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : గత ఐదేళ్లలో రైతులకు ఎదురైన నష్టాలు పునరావృతం కాకుండా నియోజకవర్గంలో రూ.5.24కోట్లతో యుద్ధప్రాతిపదికన డ్రైనేజీలు, పంట కాలువల మరమ్మత్తులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో గత ఐదేళ్లలో కనీసం తూటికాడ, గుర్రపుడెక్క కూడా సక్రమంగా తీయక పోవటంతో కొద్దిపాటి వర్షాలకే రైతాంగానికి ప్రకృతి విపత్తుల స్థాయిలో నష్టం జరిగిందన్నారు. తాను గెలిచిన వెంటనే ఈ పరిస్థితి మార్చేందుకు డ్రైనేజీ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించగా ఆయా శాఖల వద్ద కనీసం మెయింటినేన్స్ నిధులు కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వ నిర్వాకం బయటకు వచ్చిందన్నారు. దీంతో ఈ సమస్యను తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళటంతో సత్వరమే నిధులు మంజూరయినట్లు తెలిపారు. అయితే ఈ నిధులతో షార్ట్ టెండర్ పద్ధతిలో పనులు యుద్ధప్రాతిపదికన చేయించేందుకు జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ సంపూర్ణ సహకారం అందించారన్నారు. నియోజకవర్గంలో రూ.2.94 కోట్లతో 13 డ్రైనేజీ పనులు, రూ.2.30 కోట్లతో 11 పంట కాలువల పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.2.30 కోట్లతో నాగాయలంక సౌత్ ఛానల్, మందపాకల ఛానల్, ఈస్ట్ ఛానల్, కేఈబీ కెనాల్, తొమ్మిదో నెంబర్ పెద్దయాదర ఛానల్, 1,2,3,4,5 నెంబర్ల కాలువలు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. రూ.2.94 కోట్లతో చల్లపల్లి, ఘంటసాల, పమిడిముక్కల పరిధిలోని గుండేరు మేజర్ డ్రైనేజీ, చల్లపల్లి పరిధిలోని చిల్లలవాగు, బంద్రేవుకోడు, మంగలివానిసింకు, అవనిగడ్డ పరిధిలోని క్యాచ్ మీడియం డ్రైన్, కోడూరు – పిట్టల్లంక డ్రైనేజీ, అవనిగడ్డ పరిధిలోని వీరన్న అలుగు మీడియం డ్రైనేజీ, కోడూరు పరిధిలోని రత్నకోడు మేజర్ డ్రైనేజీ, లింగన్నకోడు డ్రైనేజీ, నాగాయలంక న్యూ కమ్మనమోల డ్రైనేజీ, ఉప్పు కాలువ మరమ్మత్తులు అభివృద్ధి చేపట్టినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని రైతులకు సక్రమంగా సాగునీరు సరఫరా చేయటమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. పంట కాలువల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా తాము చేపట్టిన ప్రణాళిక ప్రకారం సాగునీరు చివరి భూముల వరకూ చేరేందుకు అనువుగా పంట కాలువల మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు నియోజకవర్గంలోని డ్రైనేజీ వ్యవస్థ క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో అధ్వాన్న డ్రైనేజీలతో రైతులు ఎదుర్కొన్న సమస్యలు, నష్టాలు పునరావృతం కాకుండా ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# రోడ్డుపైన వర్షపు నీటి నిలువలను లేకుండా నిరంతరం పర్యవేక్షించండి





### నిరంతరం తాగునీటి పరీక్షలు చేస్తూ ఉండండి

### అధికారులకు ఆదేశాలు

### నిర్ణీత సమయంలోనే తాగునీటిని పట్టుకోవాల్సిందిగా ప్రజలను విజ్ఞప్తి చేసిన ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తన పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం సర్కిల్ 2, సర్కిల్ 3 పరిధిలో ఉన్న జింఖానా గ్రౌండ్స్, గాంధీనగర్, బి ఆర్ టి ఎస్ రోడ్, శారదా కాలేజ్, గురునానక్ కాలనీ, బెంజ్ సర్కిల్ తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. రోడ్లపై ఉన్న వర్షపు నీటి నిలువలను చూసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం ఎయిర్ టెక్ మిషిన్స్ తో వాటిని శుభ్రపరచడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వర్షం పడిన వెంటనే అప్రమత్తంగా ఉండి వర్షపు నీటి నిలువలను రోడ్లమీద నుండి వెంటనే తొలగించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు సైడ్ డ్రైనలలో వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లిపోయేటట్టు చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ సిబ్బంది సంయుక్తంగా ఈ సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించుకుంటూ ఒకరితో ఒకరు సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. తన పర్యటనలో సీతారాంపురం సిగ్నల్ రోడ్డు, గురు నానక్ కాలనీ రోడ్డులో పొంగుతున్న మురుగును చూసి వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజు తాగునీటి నమూనాలను సేకరించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ తాగునీటి సరఫరాలో సురక్షితమైన తాగునీటినే సరఫరా చేసేటట్టు చూసుకోవాలని అన్నారు.

ప్రజలు కూడా కేవలం విజయవాడ నగరపాలక సంస్థ నీటి సరఫరా ను విడుదల చేస్తున్న నిర్ణిత సమయంలోనే పట్టుకోవాలని, కార్పొరేషన్ తాగునీటి సరఫరా చేయని సమయంలో మోటారు ద్వారా నీరుని పట్టుకుంటే బురద నీళ్లు, రంగు మారిన నీరు వస్తుంది కాబట్టి, కార్పొరేషన్ నిర్ణీత సమయంలోనే నీటి సరఫరా చేస్తుంది కాబట్టి కేవలం ఆ సమయంలోనే ప్రజలను తాగునీరు పట్టుకోవాల్సిందిగా ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ విజ్ఞప్తి చేశారు.





## రెనో 12 5జీ సిరీస్‌ను విడుదల చేసిన ఒప్పో




విజయవాడ, మేజర్ న్యూస్ : రెనో 12 సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించిన ఒప్పో ఇండియా, దేశంలో ఏఐ ఫోన్ల లభ్యతను వేగవంతం చేసే దిశగా తొలి అడుగు వేసింది. రెనో 12 సిరీస్ నిత్యం మీకు తోడుండే ఏఐ. ఇది క్లిష్టమైన ఇమేజ్‌లను ఎడిటింగ్ లేకుండా ఫన్నీ ఫోటోలను అందించేందుకు ఏఐ ఎరేజర్ 2.0, ఏఐ క్లియర్ ఫేస్, ఏఐ బెస్ట్ ఫేస్, స్మార్ట్ ఇమేజ్ మ్యాటింగ్ 2.0వంటి ఫీచర్లను కలిగి ఉంది. ఈ పరికరాలు రోజువారీ ఉత్పాదకతను పెంచడానికి ఏఐ రైటర్, ఏఐ సమ్మరీ, ఏఐ స్పీక్‌లను కలిగి ఉన్న గూగుల్ జెమిని ఎల్ఎల్ఎం ఆధారితమైన ఏఐ టూల్ బాక్స్‌ను కూడా కలిగి ఉంటుంది. రెనో 12ప్రో 5జీ రెండు వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుంది.

## శాంసంగ్ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ముందస్తు బుకింగ్స్



విజయవాడ, మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, తమ ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్లు.. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ ల కోసం ముందస్తు బుకింగ్‌లను తెరిచింది. కొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ గెలాక్సీ ఏఐని నూతన శిఖరాలకు తీసుకువెళ్లనున్నాయి. వినియోగదారులకు ప్రత్యేకమైన మొబైల్ అనుభవాల శ్రేణిని అందిస్తాయి. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ కోసం ముందస్తు బుకింగ్ ఈనెల 10 నుండి అన్ని ప్రముఖ ఆన్లైన్, ఆఫ్లైన్ రిటైల్ స్టోర్లలో ప్రారంభమైంది.

## విద్యాశాఖలోనికి మార్పు చేసి పోస్టులు ఇవ్వాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఉన్నత విద్య అర్హత సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమకు తగిన ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయాలని డిజిటల్ అసిస్టెంట్లు అవనిగడ్డ ఎంఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. మండలి బుద్ధప్రసాద్‌ను యోజకవర్గ పరిధిలోని 6 మండలాల గ్రామసచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు ఏపి పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6 డిజిటల్ అసిస్టెంట్ అసోసియేషన్ తరువున మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు వివరించారు. తమకు క్లియర్ జాబ్ చాట్, క్లియర్ ప్రోమోషన్ ఛానల్, బెటర్ పే స్కేల్ కల్పించాలని కోరారు. తమ విద్యా అర్హతకు అనుగుణంగా తమకు విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ టీచర్స్ పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలలు, ఐటిఐ కళాశాలలు, హై స్కూల్లో అవకాశం కల్పించాలని మండలిని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో అడ్మినిస్టేటివ్ అధికారి లేక 35 శాఖలలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ పే స్కేల్ వర్తింపు చేయాలని బుద్ధప్రసాద్‌ను కోరారు. తమ అభ్యర్థనలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేయాలని డిజిటల్ అసిస్టెంట్లు మండలికి విజ్ఞప్తి చేశారు.

## పిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాధులు లోపాలపై శిక్షణ



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాదులు, లోపాలపై శిక్షణా కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ గీతాబాయి పర్యవేక్షణలో, ఆర్బీఎస్కే(రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం) ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని ప్రాథమిక వైద్యశాల సిబ్బందికి జిల్లా వైద్యాధికారి వారి కార్యాలయంలో శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మచిలీపట్నం సర్వ జనా సుపత్రి పిల్లల వైద్య విభాగాధిపతి డా. గౌరీ, పిల్లల వైద్య నిపుణులు డా. చాందినీ, డా. భార్గవి, డా హారిక వివిధ అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారి డాక్టర్ హిమబిందు, ఇతర ఆర్బీఎస్కే సిబ్బంది పాల్గొని డైస్ సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అందించు సేవల గురించి తెలియజేసారు.



## 30శాతం రాయితీతో వినియోగదారులకు అందుబాటులో ఆప్కో వస్త్రాలు

ఆప్కో డియంవో బి. శివప్రసాద్

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాల పై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో డియంవో బి.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల, కాటన్ చీరలు, ఉప్పాడ వెంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆప్కో షో రూమ్ ద్వారా అన్ని రకాల వస్త్రాల అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం, సెలబ్రేషన్స్-పోలీ క్లినిక్ రోడ్, అమరావతి - ఏలూరు రోడ్, బాపు మ్యూజియం, ఎయిర్ పోర్ట్, ఏపి సెక్రటేరియట్ షోరూమ్‌లలో గల ఆప్కో మెగా షో రూమ్‌లో 30 శాతం రాయితీ పై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మిత్రా, పేటిమ్ వంటి ఆన్‌లైన్ స్టోర్స్ నుండి కూడా ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయవచ్చునని ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని ఆప్కో డీఎంవో శివప్రసాద్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రభుత్వ పాఠశాల నుండి ఐఐటికి ఆరుగురు విద్యార్థులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన ఆరుగురు విద్యార్థులు ఐఐటి కి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్ శుక్రవారం తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన డి రాజ్యలక్ష్మి, వినయ్, ఆర్ నేహ శ్రీ,ఎం చంద్రహాస్,



ఎన్ శ్రీవల్లికలు నూజివీడు ఐఐటిలో సీట్ల సాధించగా జె.యశస్విని, శ్రీజ ఒంగోలు ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయ్యారని వివరించారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందనలు తెలిపారు

## గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై అవగాహన సదస్సు




**కంచికచర్ల జూలై 12 మేజర్ న్యూస్ :** స్థానిక రైతు సేవా కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం, విజయవాడ సహాయ వ్యవసాయ సంచాలకులు మోనిషా పాల్గొన్నారు ఈ సందర్భంగా వరిలో విత్తన రకాలు, విత్తన శుద్ధి, దమ్ము చేయునప్పుడు పాటించవలసిన పద్ధతులు, విత్తన మొదటి దశ నందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా వీర్ల తిరుపతిరావు అనే రైతు మాగాణి పొలాన్ని సందర్శించి, సమగ్ర సస్యరక్షణ, కలుపు యాజమాన్యం మొదలగు అంశాల గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఐకె శ్రీనివాస్, కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్ గ్రామీణ విత్తన ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. 24, 25 సీజన్‌కు సంబంధించి కౌలు రైతులకు కౌలు రైతు ధ్రువీకరణ పత్రం (సిసిఆర్‌సి) మంజూరు ప్రక్రియ ప్రారంభించినందున కౌలు రైతులందరూ విత రఓను సంప్రదించి కౌలు ధ్రువీకరణ పత్రాలు పొందవలసిందిగా కోరారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అడుగులు





### సవాళ్లను అధిగమించి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి
### మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు : జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 12, మేజర్ న్యూస్ :** భౌగోళిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విశిష్టతలకు నిలయమైన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం తనకు లభించిన అదృష్టమని.. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి జిల్లా సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పరిచయ కార్యక్రమం జరిగింది. మీడియా ప్రతినిధులను పరిచయం చేసుకున్న అనంతరం కలెక్టర్ సృజన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర చాలా కీలకమైందని.. మీడియా సూచనలు, సలహాలతో ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా సమష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు చేసే కృషిలో మీడియా సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు టీచింగ్ ప్రణాళికకు అనుగుణంగా బోధన జరిగేలా... మంచి బోధనా ఫలితాలు వచ్చేలా చేసి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వసతి గృహ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు కెరీర్ పరంగా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు వెళ్లేలా కౌన్సెలింగ్ అందించడం, స్ఫూర్తిని నింపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా యువతలో నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా సుస్థిర ఉపాధి అవకాశాలను పొందొచ్చని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ అంతరంపై సమగ్ర సర్వే నిర్వహించి.. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలు అందించడంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. బాయిలర్స్, రసాయనాలు వంటివి ఉన్న పరిశ్రమల్లో ప్రమాదాలు జరక్కుండా తీసుకున్న భద్రతా చర్యలపై ప్రత్యేక కమిటీలతో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎ.కొండూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల కట్టడి, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, ప్రైవేటు నీటి ప్లాంట్లు, కాలువల్లో వ్యర్థాలు తదితరాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సృజన సమాధానాలిచ్చారు. సమావేశంలో డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, అడిషనల్ పీఆర్‌వో కె.రవి, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిచెన్ గార్డెన్స్ అమలుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బాల్యం నుండి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాల ల్లో కిచెన్ గార్డెన్స్ అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లాలో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ విధానం అమలు గురించి శుక్రవారం ఉయ్యూరు విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన కార్యశా లలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థానిక క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 100 పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు, ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు మచిలీపట్నం, ఉయ్యూరు లో కార్యశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ ఆధారిత కృష్ణ జిల్లాలో రైతులు తాము పండిస్తున్న పంటలకు సరైన ఆదాయం పొందలేక, రసాయనిక ఎరువులు వాడకం అధికమై భూసారం తగ్గడం వలన దిగుబడులు సరిగా పొందలేక రైతులు నష్టపోతున్నారని, తద్వారా నాణ్యమైన ఆరోగ్యకరమైన ఆహారం లభించక వ్యాధుల బారిన పడాల్సిన పరిస్థితులలో రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవ ఎరువులు వాడకం వలన భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ విధానాలపై విద్యార్థులకు చిన్నతనం నుంచి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే ప్రకృతి వ్యవసాయంపై చిన్నతనం నుండి పిల్లలకు తెలియజేయాలనే సత్సంకల్పంతో పాఠశాల స్థాయి నుండి పెరటి తోటల పెంపక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు స్వగ్రామాలకు వెళ్లినప్పుడు వారి ద్వారా గ్రామాల్లో నెమ్మదిగా మార్పు రావడం జరుగుతుందన్నారు. తొలి దశలో రైతు సాధికార సంస్థ పరిధిలో ఉన్న పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు విత్తన శుద్ధి, ఘన, ద్రవ, బీజామృతాలు అంటే ఏమిటి వాటి వలన మొక్కలు ఎంత బాగా పెరుగుతాయనే విషయం పైన వారికి అవగాహన కలిగించాలన్నారు. కాళీ పిరియడ్లలో విద్యార్థులకు ఈ కార్యక్రమం పైన సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని భారంగా భావించక, ఇదొక మంచి అవకాశంగా, బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. జిల్లాలో మోపిదేవి జడ్పీ పాఠశాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరటి తోటల పెంపకం చేపట్టి సక్సెస్ అయ్యారని, ప్రధానోపాధ్యాయురాలు తమ అనుభవాలు కార్యశాలలో వివరించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి పార్థసారథి ప్రకృతి వ్యవసాయంపై జరిగిన కార్యశాలలో అవగాహన కల్పించారు.



### దివ్యాంగులకు స్పందన చేస్తున్న
## సేవలు బేష్

**గన్నవరం, జూలై 12, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం సేవలు బేష్ అని సామాజిక వేత్త, ప్రముఖ అడ్వకేట్ గన్నవరం శ్రీ ప్రజ్ఞ హైస్కూల్ అధినేత సూరి పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం పవన్ కుమార్ స్పందన మానసిక వికాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ స్పందన దివ్యాంగులకు ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజన సౌకర్యాల ఏర్పాటు వంటి సర్వీస్ చెయ్యడం అద్భుతమని, ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను, సెక్రటరీ రజిత వెంకట్‌ను పవన్ కుమార్ అభినందించారు. సామాజిక బాధ్యతతో స్పందన మానసిక వికాస కేంద్రానికి తోడ్పాటు అందించవలసిన బాధ్యత మనపై ఉందని పవన్ కుమార్ అన్నారు. చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ సామాజిక వేత్త సూరి పవన్ కుమార్ లాంటి గొప్ప మానవతా మూర్తులు, పెద్దలు సహాయ సహకారాలతో స్పందన మానసిక వికాస కేంద్రం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# పాఠశాల విద్య ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత




### మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పాఠశాల విద్య ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని, విద్యార్థులకు సంబంధించిన పథకాలను సక్రమంగా అమలు చేయడంలో తగిన విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన నగరంలోని తన బంగ్లా నుంచి జిల్లాలోని మండల విద్యాధికారులు (ఎంఈఓ), ఇతర విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు, స్టూడెంట్ కిట్స్ పంపిణీతో పాటు వాటి సమస్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, ముఖ్యంగా గుడ్డు, చిక్కీ, రాగి జావా సక్రమంగా అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించాలని, పాఠశాలల్లో అందిస్తున్న పోషకాహారం తీసుకోకపోవడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులకు రక్తహీనత (అనీమియా)తో పాటు ఇతర పోషకాహార లోపసమస్యలు తలెత్తు తాయని వివరించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం ప్రకారం భోజనం సిద్ధం చేయాలన్నారు.

వంట చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలని, విద్యార్థులు భోజనం చేసిన తర్వాత కూడా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణపై అధికారులు తరచుగా పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఆ సమయంలో గుర్తించిన రిమార్కులను తనకు సమర్పించాలన్నారు. ఈ క్రమంలో తాను కూడా కొన్ని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామన్నా రు. పెనమలూరులోని ప్రభుత్వ పాఠశాలలో వంట చేసేందుకు షెడ్ లేదని మండల విద్యాధికారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అక్కడ ఇంజినీరింగ్ అధికారులు పర్యటించి షెడ్ నిర్మాణం చేపట్టాలని, అందుకు అయ్యే నిధులను సమకూరుస్తామన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ వివరాలపై ఆయన ఆరా తీశారు. విద్యార్థులకు పంపిణీ చేసిన షూస్ సైజులు సరిపోవడం లేదని, మార్చ్ ఏప్రిల్ నెలలో వారి నుంచి తీసుకున్న కొలతలకు పాఠశాలలు పున ప్రారంభం అయ్యేనాటికి వారి ఎదుగుదల కారణంగా సైజుల్లో వ్యత్యాసాలు వస్తున్నట్లు అధికారులు వివరించారు. సైజుల్లో వ్యత్యాసాలు ఉన్న షూస్ లను మిగతా పాఠశాలల్లోని సైజులను పరస్పరం మార్పిడి చేసుకోవాలని, తద్వారా చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుందని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తానా, విద్యాశాఖ ఏడి అజీజ్, సెక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఎంఈఓలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓ ప్రభాకర్ మృతి



నందిగామ, జూలై 12, మేజర్ న్యూస్ : మండలంలోని అడవి రావులపాడు శివారు కే కంద్రిక అగ్రహారం వద్ద నందిగామ వీఆర్వో కీసర ప్రభాకర్ రావు మృతి చెందాడు. సేకరించిన సమాచారం మేరకు పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామానికి చెందిన కీసర ప్రభాకర్ రావు( 51) నందిగామ ఏడవ వార్డు సచివాలయం వీఆర్వో గా మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభాకర్ రావు కు 15 సంవత్సరాల కిందట చందర్లపాడు మండలం బొబ్బిళ్ళపాడు గ్రామానికి చెందిన విజయలక్ష్మి వివాహమైంది, వీరి కికుమార్తె కుమారుడు ఉండగా వారు. నందిగామ మండలం సిలువ గిరి మరియానివాన్ స్కూల్లో 8,9, తరగతి తరగతులు చదువుతున్నారు. కొద్దిరోజులుగా ప్రభాకర్ రావు అనారోగ్యంతో బాధపడుతుండగా విజయవాడ ఆస్పత్రికి వెళ్లి తిరిగి ప్రభాకర్



రావు చందర్లపాడు మండలం బొబ్బిలిపాడు అత్తారింటికి గురువారం రాత్రి మోటార్ సైకిల్ పై వెళుతుండగా కే కంద్రిక అగ్రహారం అడ్డరోడ్డు వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గల కందకంలో బైక్ తో పడగా ప్రభాకర్ రావు కందకల్లో ఉన్న పెద్ద బండరాయితలకు బలంగాతగలటం,మోటార్ సైకిల్ అతనిపై పడటంతో మృతి చెందాడు, శుక్రవారం ఉదయం అడవిరావులపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు పొలానికి వెళ్తూ చూసిసమాచారాన్ని పోలీసులకు తెలిపారు,సిఐ హనీష్,ఎస్సై పండు దొర, తాసిల్దారు సరస్వతి డిప్యూటీ తాసిల్దారు రెబ్కారాణి, ఆర్ ఐ వేణు కుమారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు మృతుడు ప్రభాకర్ రావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించారు సంఘటనపై ప్రభాకర్ భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు విధినిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ప్రభాకర్ రావు మృతి పట్ల రెవిన్యూ అధికారులు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు



### శ్రీ జగన్నాథ రథయాత్రను

## విజయవంతం చేయండి

### శ్రీ వాసుదేవ గోశాల నిర్వహకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆషాఢ మాసం యొక్క ప్రకాశవంతమైన అర్థ భాగంలో ప్రతి సంవత్సరం జరుపుకునే పురాతన, అతి పెద్ద హిందూ రథోత్సవం భారతదేశంలోని ఒడిషా రాష్ట్రంలోని పూరీ నగరంలో ఈ పండుగ జరుగు తుంది అని, ఆ సందర్భాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలో కూడా శ్రీ జగన్నాథ రథయాత్ర చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం శ్రీ వాసుదేవ గోశాల నిర్వాహకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున శుక్రవారం చాకిరేవుపాలెం ఐదు రోడ్ల సెంటర్ వద్ద శ్రీ జగన్నాథ మందిరంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఆహ్వాన కరపత్రములను శ్రీ వాసుదేవ గోశాల నిర్వాహకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లపాటి సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ పూరి యొక్క రథయాత్ర మాదిరిగా మన మచిలీపట్నంలో శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నామని, ఈ రథయాత్ర శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి నిజాంపేట బొబ్బిలి వేణుగోపాలస్వామి దేవాలయము నుండి ఈడేపల్లి శక్తి గుడి మీదుగా రేవతి సెంటర్ మీదుగా కోనేరు సెంటర్ నుండి పోర్టు రోడ్డు బుట్టాయిపేట, రామానాయుడుపేట మీదుగా ఐదు రోడ్ల సెంటర్లోని జగన్నాథ మందిరం వరకు అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, ఆధ్యాత్మికవేత్త, శ్రీ దేవత సత్య శ్రీనివాస్ పాల్గొంటారన్నారు. కావున భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని మచిలీపట్నంలో జరిగే శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. రథయాత్ర అనంతరం శ్రీ జగన్నాథ మందిరంలో ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహిస్తారన్నారు. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొనడం ద్వారా ఎంతో పుణ్యఫలం మనకు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి. వి. ఫణి కుమార్, శ్రీహరిదాస్, తలారి రాంబాబు, కట్టా సుబ్రమణ్యం, జోగిగోపి తదితరులు పాల్గొన్నారు.




## మానవసేవయే మాధవసేవ

### టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : తోటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ సూచనల మేరకు శుక్రవారం బె రా క మినిస్ట్రీస్ అధినేత కె.కిరణ్ పాల్ కిడ్నీ వ్యాధితో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పోలి మెట్ల ప్రకాష్‌కు గొర్రెపాటి గోపీచంద్ చేతుల మీదగా 49 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ బెరాక మినిస్ట్రీస్ అధినేత కె. కిరణ్ పాల్ కుల మతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందించడంలో ముందుంటారు అన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఎంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పోలిమెట్ల ప్రకాష్ కు అడిగిన వెంటనే కిరణ్ పాల్ 49 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. మానవసేవయే మాధవసేవ అని కష్టాల్లో ఉన్న తోటి మనిషికి సహాయపడటం మన కర్తవ్యంగా భావించాలి అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపీచంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చిన్నం సురేష్, పి.వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో ఆశా వర్కర్స్ నిరసన



నందిగామ, జూలై 12, మేజర్ న్యూస్: జిల్లాలోని ఏ.కొండూరు మండలం ఏ. కొండూరు పిహెచ్ సిలో అధికారుల నిర్లక్ష్యం వలన మృతి చెందిన ఆశా వర్కర్ తోట రాధమ్మ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నందిగామలో ఆశా వర్కర్స్ నిరసన వ్యక్తం చేశారు.లింగాలపాడు పిహెచ్‌సిలో ఆశా నోడల్ ఆఫీసర్ సరోజినికి సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. లింగాల పాడు, గోళ్ళమూడి, నందిగామ డివిఆర్ కాలనీ, అనాసాగరం, పీహెచ్సిల లో వినతిపత్రం అందజేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గో పాల్, ఆశా వర్కర్ సిఐటియు నాయకులు తిరుమల దేవి, వనజ,ప్రభావతి, నాగమణి, గోవిందమ్మ, శివకుమారి, స్రవంతి, కవిత, సునీత, ప్రశాంతి, మోనిక, పద్మ, యేసురాజాం, కవిత, నాగ రాజ్యం, నాయకులు పాల్గొన్నారు.

## నిమ్రా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



ఇబ్రహీంపట్నం, జూలై 12, మేజర్ న్యూస్ : స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జూపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ ప్రజలకు పరీక్ష నిర్వహించారు. వృద్ధులకు బీపీ, షుగర్ తో పాటుగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. నిమ్రా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో నిమ్రా ఫార్మసీ, ఫామ్ డి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు సేవా దృక్పథంతో పాటుగా సమాజం కొరకు తమ వంతు బాధ్యత నిర్వహించాలన్న ఉద్దేశంమే ఉచిత మెడికల్ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కళాశాల అధ్యాపకులు కోలా ఈశ్వరి, గోపి ప్రియాంక, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నాపురం కులదోషణ దొమ్మి కేసుకొట్టివేత

### కృష్ణాజిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు తాలూక పోలీస్ స్టేషన్ పరిధి చిన్నాపురం గ్రామంలో 2019 అక్టోబర్ నెలలో జరిగిన కుల దూషణ దొమ్మి కేసులో ఇరువురునిందితులపై నేరం రుజువు కాకపోవడంతో కేసు కొట్టివేస్తూ నిందితులను నిర్దోషులుగా విడుదల చేస్తూ కృష్ణాజిల్లా ఎస్సీ ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ఎస్.చిన్నబాబు శుక్రవారం తీర్పు చెప్పారు. చిన్నాపురం గ్రామం కి చెందిన తాడికొండ నాగిరెడ్డి చిన్నాపురం గ్రామంలో డి ఫారం పట్టా ద్వారా రెండు ఎకరాల 54 సెంట్లు తన తాత నుండి తనకు సంక్రమించిందని తమ భూమిని రెవెన్యూ అధికారులకు తనకు అప్పగించిన చిన్నాపురం గ్రామం చెందిన నిందితులు విచారపు మాధవరావు (80) రాజులపాటి సత్యనారాయణ (50) అనే వ్యక్తులు 2019 అక్టోబర్ 18వ తేదీన చిన్నాపురం రొయ్యల చెరువు వద్ద తనని అడ్డగించి కులం పేరుతో దూషించి తనపై దొమ్మి చేసినట్లుగా అక్టోబర్ 20వ తేదీన బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తాలూకా పోలీసులు ఐపిసి 447, 324,506, 34, ఎస్సీ ఎస్టీ చట్టం సెక్షన్ 3 కింద కేసు నమోదు చేశారు. అయితే నిందితులు 45 సంవత్సరాల క్రితం దస్తావేజులు రీత్యా మాధవరావు భార్య పేరు న ఆస్తి కొనుగోలు చేశామని కేవలం తాడికొండ నాగిరెడ్డి చట్టాన్ని దురువినియోగపరుస్తూ తమపై అక్రమ కేసు బనాయించాడని వాదన పెట్టారు. కేసు విచారణలో 9 మంది సాక్షులను విచారణ చేశారు. విచారణ అనంతరం నిందితులపై నేరం నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడంతో కేసుకొట్టివేస్తూ న్యాయమూర్తి చినబాబు తీర్పు చెప్పారు. నిందితులు తరపున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, కమ్మిలి విజయకుమార్, మద్దాల సువర్ణ రాజు, జొన్నల వెంకట నాగరాజు కేసు వాదించారు.

## సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆషాడ మాస సారె



**గన్నవరం (ఉంగుటూరు), జూలై 12, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం, ఉంగుటూరు, తేలప్రోలు గ్రామాలలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడ మాస సారె ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని అన్ని మండలాల్లో అమ్మవారికి సారె సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది. అందులో భాగంగా తేలప్రోలు గ్రామం నుండి ఆత్కూరు కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించడం జరిగిందని గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యదవల్లి పాండురంగారావు తెలియజేశారు. మహిళా కమిటీల సహకారంతో భక్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో జై దుర్గా నామస్మరణతో తేలప్రోలు గ్రామం శ్రీ రామాలయం నుండి శ్రీ కనకదుర్గ అమ్మవారి వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తేలప్రోలు కోలాట టీం, గ్రామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం




**ఇబ్రహీంపట్నం, జూలై 12,మేజర్ న్యూస్ :** కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ ఎంప్లాయీస్ సంఘ్ బ్రాంచి ఆధ్వర్యంలో 136 వ డివిజనల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ సెక్రటరీ ఎం.జి.అరుణ్ కుమార్, డివిజనల్ ప్రెసిడెంట్ బాబు నాయక్, తిరుపతి, సికింద్రాబాద్, లాలాగూడ వర్క్ షాపు బ్రాంచిల నాయకులు పాల్గొని పలు రైల్వే కార్మిక సమస్యలపై చర్చించారు. రైల్వే కార్మికుల సమస్యలపై ఎన్ఎఫ్ఐఆర్ అండ్ ఎస్ సీఆర్ఈ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య చేస్తున్న రాజీలేని పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమాన్ని బ్రాంచ్ కార్యదర్శి, సీడబ్ల్యూసీ మెంబర్, డివిజన్ సహాయ కార్యదర్శి గద్దా సురేష్ పర్యవేక్షించారు. సమావేశానికి బ్రాంచ్ అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. వర్కింగ్ చైర్మన్ దాసరి డేవిడ్ రాజు, అసిస్టెంట్ సెక్రటరీ గూడవల్లి సుధాకర్, ఎస్.బోయాజ్, లాలియా నాయక్, ఆర్.నాగమద్దయ్య, ఎం.డి.రబ్బాని, కె.శంకర్, బ్రాంచి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కానూరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వద్ద మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అధ్యక్షతన వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలతో కలసి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయి సుస్వర మాట్లాడుతూ పిల్లలలో అరుదుగా వచ్చే నీళ్ళ విరోచనాలు, అతిసారం వ్యాధులకు ఐదు సంవత్సరముల లోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులకు 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలను ఇవ్వటం ద్వారా వారికి అవసరమైన వెంటనే ఒ ఆర్ యస్ ద్రావణాన్ని తయారు చేసుకొని విరోచనానికి వెళ్లిన ప్రతిసారి బిడ్డకు తప్పనిసరిగా తాగించవలనని తెలియజేసినారు.దీనితోపాటు 14 రోజులు జింక్ మాత్రలను ఇవ్వటం వలన అతిసారవ్యాధి యొక్క వ్యవధి, తీవ్రత తగ్గి ఎక్కువ కాలం వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటారనిరి. వంట చేసేముందు, ఆహారం తినిపించేముందు, పిల్లల మలము లేదా మరుగు దొడ్డిని శుభ్రపరిచిన తరువాత సబ్బుతో చేతులను సుబ్ర పర్చుకోవలెననిరి. కలుషితం కాకుండా సురక్షితమైన మంచి నీటిని తాగవలెను. జిల్లా ఆరోగ్య విద్య విస్తరణాధికారి బి శివసాంబి రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటవలన కీటక జనత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగు, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులను నియంత్రించవచ్చుననిరి. దోమ కాటు నుండి రక్షణ పొందుటకు దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ వాడటం,శరీర భాగాలను పూర్తిగా బట్టలతో కప్పి ఉంచుకొనుట, ఇంటి కిటికీలు, ద్వారాలకు మెషలను ఏర్పాటు చేయుట, ఉదయం, సాయంత్రం వేళల్లో దోమలు ఇంటిలోనికి ప్రవేశించకుండా తలుపులు, కిటికీలు రెండు గంటల పాటు మూసివేయుట చేయవలసినదిగా ప్రజలను కోరడమైనది.బాలిక విద్య హక్కు చట్టం ప్రతినిధులు మాట్లాడుతూ లింగ వివక్షత లేని సమాజం కావాలంటే స్త్రీకి విద్య చాలా ప్రధానమైనది అని తెలియజేసినారు.ముగింపు సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య సిబ్బందికి గ్రామస్తులు తరపున తమ సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చెక్కా లక్ష్మీ,గ్రామ పెద్దలు, ప్రజలు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆకూరి శ్రీనివాసరావు, ఎన్.శ్రీదేవి,బి.నాగరాజు, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, బాలికా విద్య హక్కు చట్టం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికులు, రైతులకు వెన్నుదన్నుగా కూటమి పాలన



**నూజివీడు, మేజర్ న్యూస్ :** కార్మిక, కర్షక, శ్రామిక, రైతాంగానికి వెన్నుదన్నుగా కూటమి పాలన నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు గోళ్ళ వెంకటేశ్వరరావు(చిన్ని) అన్నారు. నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో శుక్రవారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలోని కూటమి ప్రభుత్వం రైతులు, కష్టజీవులకు అండగా పాలన కొనసాగి స్తుందని వివరించారు. గత పాలకుల మాదిరిగా రైతులను, కార్మికులను నిర్లక్ష్యం చేయడం ఉండదని స్పష్టం చేశారు. సకాలంలో రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేస్తారని చెప్పారు. నిబంధనలను సడలిస్తూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతాంగానికి భరోసా కల్పించడంతో పాటుగా, వ్యవసాయ యంత్ర సామాగ్రిని కూడా అందిస్తామని చెప్పారు. రైతుని రాజుగా నిలబెట్టడమే తమ పాలన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కౌలు గుర్తింపు కార్డ కోసం వచ్చిన రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వీరందరికీ త్వరలోనే గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోళ్ళ విజయరాజు, గోళ్ళ లోకేశ్వరరావు, చింతమనేని శ్రీనివాసరావు, గోళ్ళ భాస్కరరావు, వీఆర్వో శ్రీరాములు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ పావని, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, జూలై 12, మేజర్ న్యూస్ :** వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులుప్రభలే ప్రమాదం పొంచి ఉన్నందున తక్షణమే అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం గన్నవరం ఎండిఓ కార్యాలయంలో నియోజవర్గ స్థాయి లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగునీరు పారుదల అయ్యేలా చూడాలన్నారు. రోడ్ల వెంట మురుగునీటి కుంటల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియావంటి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున దోమల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నీటి కాలుష్యాన్ని నివారించి, సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల వెంట చెత్త చెదరం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సూచించారు. ఆరోగ్యశాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం





**గత వైసీపీ పాలనలో సాగునీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు**

**ఈ మండలంలోనే పల్లంపల్లి ఎత్తిపోతల అతి పెద్ద పథకం**

**రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను**

**పల్లంపల్లి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సభలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం అన్ని పనుల్లాగే ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసిందని, కనీసం నిర్వహణ పనులూ చేపట్టలేదని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో పల్లంపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత వైసిపి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయి అని ఆరోపించారు. వాటిని సరిదిద్దడానికే ఆరు నెలలు సమయం పడుతుందని, సమస్యలను ప్రాధాన్యతా క్రమం లో పరిష్కరిస్తాం స్పష్టం చేశారు. రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని, గత అరాచక పాలనలో సాగు నీటి వ్యవస్థలను అధోగతి పాలు చేశారు అని మండిపడ్డారు.

ఈ మండలంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకం పల్లంపల్లి ఎత్తిపోతల పథకం అని, రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తాను అని రైతులకు చెప్పారు. గత ఎన్నికలలో మండలం నుంచి, గ్రామం నుంచి తనకు మంచి మెజార్టీ అందించారు అని, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువలేనని, ఎన్ని పనులు చేసినా రుణం తీర్చుకోలేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అనాధ శవానికి అంతిమసంస్కారం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక చల్లపల్లి నిమ్మలతోట సీయోను వృద్ధాశ్రమంలో గత రెండున్నర సంవత్సరాలు క్రితం చల్లపల్లి బస్టాండులో అనాధగా ఉన్న నూవతు లక్ష్మిని అప్పటి ఎస్ ఐ డి. సందీప్, జనసేన నాయకులు అడపా రవి స్థానిక నిమ్మలతోట సీయోను వృద్ధాశ్రమంలో చేర్పించారు. లక్ష్మి శుక్రవారం మృతి చెందాగా సమాచారాన్ని అడపా రవి ద్వారా ప్రస్తుతం కంకిపాడు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డి. సందీప్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అడపా రవి రూ 2 వేలు ఆర్థిక సహాయం అందచేయటంతో ఆశ్రమ నిర్వాహకులు శీలం. భాస్కర రావు అంత్యక్రియలు నిర్వహించారు.




## ఇన్కమ్ టాక్స్ పై అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం, జూలై 12, మేజర్ న్యూస్ :** డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం 3 వ అంతస్తు సమావేశ మందిరం, సేవాభవన సముదాయంలో ఇన్కమ్ టాక్స్ పై అవగాహనా సదస్సును చీఫ్ ఇంజనీర్ ఓ అండ్ యమ్ టి. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భముగా ప్రసంగిస్తూ ఇన్కమ్ టాక్స్ సకాలంలో, స్థిరంగా పన్ను చెల్లింపు, రిటర్న్ ఫైల్ చేయడం వల్ల ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం డబ్బును కలిగి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు పన్నులు చెల్లించడం లేదా రిటర్న్లను ఇచ్చిన సమయం ప్రకారం చేయాలనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్, యన్.అభినయ మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ లో రిబేట్ ను పొందుటకు వివిధ సెక్షన్ లు కలిగి ఉన్నవి వాటి ద్వారా మీ ఇన్కమ్ టాక్స్ లో రిబేట్ పొందవచ్చు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ ఎక్కువ కట్టిన దానిని రిఫండ్ చేసుకోవచ్చు. వడ్డీతో సహా మీరు మీ ఇన్కమ్ టాక్స్ రిటర్న్ సరైన సమయమునకు సమర్పించండి. కొంత మంది తెలియక అనవసర రిఫండ్ లను ఎక్కువగా క్లెయిమ్ చేస్తున్నారు దానివలన వారు ఇబ్బందులకు గురు అవుతారు. అంతేకాక వారికీ జైలు శిక్ష, 200 శాతం వరకు జరిమానా విధించ బడుతుంది. కావున అటు వంటి చర్యలకు పాల్పడవద్దు అని తెలిపారు. తదుపరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అసిస్టెంట్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్ డి. విజయ బాబు, 80 సిసిసి, 80జి, 80 ఈ ఈ తదుపరి సెక్షన్ల ద్వారా ఎంత ఎంత రిబేట్ క్లెయిమ్ చేయవచ్చు. దాని ద్వారా ఎంత ఇన్కమ్ టాక్స్ రిబేట్ పొందవచ్చు అన్న విషయమును ఇన్కమ్ టాక్స్ రిటర్న్ ఎలాగా ఫైల్ చేయాలి. ఎవరు ఎవరు ఏఏ రిటర్న్ ఫైల్ చేయాలో తెలిపారు. తదుపరి అక్కడకు వచ్చిన ఉద్యోగస్తులు వారికీ ఉన్న సందేహాలను నివృత్తి చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్, చాముండేశ్వరి, పర్యవేక్షక ఇంజినీర్ పరి పాలనా విభాగము కె.వి. నాగేశ్వరరావు, పర్య వేక్షక ఇంజినీర్ చతుర్ద దశ పి.అనురాధ, పర్య వేక్షక ఇంజినీర్ బొగ్గు సంబాళింపు విభాగము టి.వి. భాస్కరరావు, పర్యవేక్షక ఇంజినీర్ సివిల్ విభాగము, రమణమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ పర్యావరణము ఉమామహేశ్వరావు, డీప్యూటీ సెక్రటరీ సుశీల, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) రమేష్, ఫ్యాక్టరీ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ మోహిత్ కుమార్, రామ్ ప్రసాద్, అంకమ్మరావు, ఛార్టర్డ్ అకౌంటెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఇంటర్మీడియేట్ విద్యార్థినులకు నోట్ పుస్తకాల పంపిణి

**ఇబ్రహీంపట్నం, జూలై 12, మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గర్ల్స్ హై స్కూల్ ప్లస్ -2లోని ఇంటర్మీడియేట్ విద్యార్థినులకు నోట్ పుస్తకాలు అందించారు. ఎంపీసీ, సిఈసి గ్రూప్స్ లలో చదివే మొత్తం 117 విద్యార్థినులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.పద్మలత, ఎస్ ఎం సి చైర్మన్ ఎన్.పుష్ప నోట్ పుస్తకాలను అందించారు. మంచి క్వాలిటీ తో ఒక్కరికి 12 నోట్ పుస్తకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు అందించడం శుభపరిణామం అని హెచ్ఎం బి.పద్మలత పేర్కొన్నారు. ఎస్ ఎమ్ సి చైర్మన్ ఎన్ పుష్ప మాట్లాడుతూ నోట్ పుస్తకాలను పొందటం మనకు చాలా ప్రయోజనం అని, వీటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని మంచి పేరు తెచ్చుకోమని కోరారు. నూతన ప్రభుత్వం టెక్స్ట్ బుక్స్, కిట్స్ అందిస్తుందని సూచించారు.

## చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

**ప్రాజెక్టు డైరెక్టర్ టి. జి. పద్మావతి**



**గన్నవరం, జూలై 12, మేజర్ న్యూస్ :** మహిళ రక్షణ చట్టల గురించి మహిళలు అవగాహన కల్గిఉండాలి అని ప్రాజెక్టు డైరెక్టర్ టి జి పద్మావతి అన్నారు. శుక్రవారం ఏ పి స్త్రి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గన్నవరం ఐ సి డి యస్ ప్రాజెక్టు కార్యాలయంలో మహిళలు, పిల్లలు రక్షణ చట్టాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలలు మహిళలు రక్షణ కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చింది తెలిపారు. బాలల హక్కులు భంగం కలిగించిన, బాల్య వివాహాలు చేసిన శిక్షకు అర్హులని అన్నారు. స్త్రీల అక్రమ రవాణ, మానభంగాలు చేసిన వారికి కట్టిన శిక్షలు అమలు చేస్తారని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు కూడా చట్టాల గురించి అవగాహన కల్గి ఉండాలని సూచించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ స్వామి గర్భిణి స్త్రీల పి యం జె జె బి పై పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యూషశ్రీ, డి సి పి ఓ మోనిషా, సీ డీ పీ ఓ పి వెంకటలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిహార చెక్కులను అందజేసిన ఆర్డీవో రవీంద్ర



**నందిగామ, జులై 12, మేజర్ న్యూస్:** అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన, పాక్షికంగా గాయపడిన వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆంధ్రా ఆసుపత్రిలో నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు పరిహారానికి సంబంధించిన చెక్కులను అందజేశారు. రవి కుమార్ విశ్వకర్మ (జార్ఖండ్), అరవింద్ యాదవ్ (యూపీ), శుభం సోమి (యూపీ), జి.కుమార్ (యూపీ), దినేష్ కుమార్ (యూపీ), నాగేంద్ర చౌరాసియా (యూపీ), వివేక్ సింగ్ (బీహార్)లకు సంబంధించి ఏడుగురి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు. మన రాష్ట్రానికి చెందిన వారికి ఇప్పటికే పరిహారం అందజేయగా ఈరోజు ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి పరిహారం అందించారు.





# వ్యవసాయం, స్వయం ఉపాధికి ప్రాధాన్యమివ్వాలి



### బ్యాంకుల వారీగా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించండి

### ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమల్లో భాగస్వాములుకండి

### డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో బ్యాంకర్లతో కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 12, మేజర్ న్యూస్ :** అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు స్వయం ఉపాధి కల్పన పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ సృజన అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం (డీఎల్ఆర్‌సీ) జరిగింది. ఈ సమావేశాలకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, ఆర్‌బీఐ ఏజీఎం సీహెచ్ నవీన్ కుమార్‌బీ యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్, కన్వీనర్, ఐఎస్‌-ఎస్ మూర్తి, నాబార్డు డీడీఎం మిలింద్ చౌసాల్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరైన ఈ సమయంలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన, వ్యవసాయం, ఎంఎస్ఎంఈబీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు-బ్యాంకు లింకేజీ, ఆర్థిక సాక్షరత కార్యక్రమాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అంశాల్లో పురోగతి తదితరాలపై చర్చించారు. తొలుత ఎల్‌డీఎం కె.ప్రియాంక అజెండాలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 90, సెమీ అర్బన్‌లో 122, అర్బన్-మెట్రోలో 326 మొత్తం 538 బ్యాంకు బ్రాంచులు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా మొత్తం డిపాజిట్లు, అడ్వాన్సులుబీ ఎస్‌హెచ్‌జీలకు అడ్వాన్సులు, కీలక బ్యాంకింగ్ సూచికల్లో పురోగతిని వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధనను వివరించారు. ప్రాధాన్య రంగంలో 136.15 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 333.91 శాతం మేర లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. మొత్తం లక్ష్యం రూ. 39 వేల కోట్లు కాగా రూ. 92,651 కోట్లు (237.57 శాతం) మేర అందించినట్లు వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల(ఎంఎస్ఎంఈ)కు సంబంధించిన లక్ష్యాలు-సాధించిన ప్రగతిని తెలియజేశారు.

**బ్యాంకులు, బ్రాంచ్‌ల వారీగా ప్రగతి ముఖ్యం: కలెక్టర్ సృజన**

ప్రజా సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో బ్యాంకులది కీలకపాత్ర అని.. ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా బ్యాంకులు, బ్రాంచ్‌ల వారీగా లక్ష్యాల సాధనకు కృషిచేయాలని కలెక్టర్ సృజన సూచించారు. పీఎం ఈజీపీ, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన వంటి పథకాల ద్వారా పూర్తిస్థాయిలో సమాజానికి ప్రయోజనాలు లభించేలా బ్యాంకులు కృషిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని.. అర్హులైన వారిని స్వయం ఉపాధి దిశగా చేయిపట్టి నడిపించేందుకు కృషిచేయాలన్నారు. ఆర్థిక సాక్షరత కార్యక్రమాలను క్రియాశీలంగా నిర్వహించాలని.. బ్యాంకుల సేవలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సృజన సూచించారు.

శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలులో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని... సమష్టి భాగస్వామ్యంతో ప్రజల ఆర్థిక సాధికారతకు కృషిచేయాలని కోరారు. రుణాల మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి అర్హులకు మేలు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో భాగంగా జిల్లాకు సంబంధించి నాబార్డ్ - పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (2024-25)ను ఆవిష్కరించారు. వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలకు రూ. 12,611 కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ. 8,193 కోట్లు, ఎగుమతుల క్రెడిట్‌కు రూ. 93.50 కోట్లు, విద్యా రంగానికి రూ. 458 కోట్లు, హౌసింగ్ కు రూ. 1,695 కోట్లు తదితర రంగాలకు మొత్తం రూ. 24,413 కోట్లకు అంచనాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జీఎం డీఐసీ ఎ.సుధాకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.





### ఎత్తిపోతల పథకం మోటర్లతో నీటి విడుదల

**నందిగామ, జూలై 12,మేజర్ న్యూస్ :** మండలంలోని కొణతమాత్మకూరు గ్రామంలో ఎత్తిపోతల పథకం మోటార్లను లిఫ్ట్ ఇరిగేషన్ నూతన అధ్యక్షుడు ఏజెంట్లు అప్పారావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరంకి వీర స్వామి, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు మాజీ ఎంపీపీ మన్నే కళావతి, గ్రామ నాయకులు రైతుల సమక్షంలో ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు.ఎత్తిపోతల పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా 1995లో ప్రారంభించి ఇప్పటికీ 1600 ఎకరాలకు సాగునీరు అందిస్తూ సుభిక్షంగా కొనసాగడానికి రైతులు ఐక్యత కారణమని అన్నారు.ఈ ఎత్తిపోతల పథకం కొణతమాత్మకూరు గ్రామ రైతులకు కాకుండా జొన్నలగడ్డ,రామిరెడ్డిపల్లి, తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్లూరు, గ్రామాల రైతులకు కూడా ఉపయోగపడటం చాలా ఆనందదాయకంగా ఉంది నాయకులు అన్నారు. రైతుల పక్షాన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రైతు లేనిదే రాజ్యం లేదని రైతులు పంటలు పండిస్తేనే ప్రతి వ్యక్తి ప్రతి రోజు భోజనం చేయగలుగుతున్నాడని అలాంటిది గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులను నిర్లక్ష్యం చేశారని మరల రైతు ప్రభుత్వం వచ్చిందని రైతులు, రైతు కూలీల భవిష్యత్తు భరోసా అందిందని రైతులు ఆనందంగా ఉన్నారని తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో జవాజి భాస్కరరావు, మన్నేపల్లి విజయ్,తాళ్లూరి చిన్నరసింహారావు, చెరుకూరు సాంబశివరావు, లగడపాటి శ్రీనివాసరావు, అబ్బూరి వెంకటేశ్వరరావు, గాదెల రామారావు,అక్కిశెట్టి మొగులేశ్వరరావు లగడపాటి కృష్ణమూర్తి,దుండిగాల అనంతరాములు,చేబ్రోలు చంద్రశేఖరరావు,ధామ రాఘవేంద్రరావు,లగడపాటి నాగేశ్వరరావు,మందా నాగేశ్వరరావు,అంగడాల రామకృష్ణ కేశ గాని వెంకటేశ్వర్లు, గింజుపల్లి శ్రీనివాసరావు, ముప్పా వీరాంజనేయులు, తదితర రైతులు రైతు నాయకులు పాల్గొన్నారు.

### మీర్జాపురం విద్యార్థినికి ట్రిపుల్ ఐటీలో సీటు



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని పామర్తి శైలజాకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని డివిఎల్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో 579 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో శైలజా నిలిచిందని తెలిపారు. శైలజకు ట్రిపుల్ ఐటీలో సీటు రావడంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుకై కృషి



**హనుమాన్ జంక్షన్, జులై 12, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఐదేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని దీంతో అంతర్గత రహదారులు, తాగునీటి సమస్యలు వేధిస్తున్నాయని వీటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో ఎస్.ఎస్. మెడికల్ అండ్ ఫ్యాన్సీ దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వెంకట్రావ్ కు ఎదురేగి గ్రామంలోని పోలవరం కాలవ వద్ద కు పెద్ద సంఖ్యలో చేరుకున్న తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలుకగా, యువకులు బాణాసంచా కాల్చి, గజమాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పోలవరం కాలువ వద్ద నుండి పూలవర్షం కురిపిస్తూ, మేళతాళాలతో ట్రాక్టర్ ల ర్యాలీ నడుమ గాంధీబొమ్మ వద్దకు చేరుకున్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన వెంకట్రావు మాజీ సర్పంచ్ కలపాల జగన్మోహన్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చెరువుగట్టుపై ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్రావ్ భారీ విజయం సాధించిన సందర్భంగా ఆయన అభిమానులు 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు, రాష్ట్రంలో ఉచితఇసుక ఇస్తూ ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు



పాలాభిషేకం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి, హరికృష్ణ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మల్లవల్లి పారిశ్రామిక వాడ లో పూర్తిస్థాయి పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామికవేత్తలతో పలు దఫాలు సమావేశం అయినట్లు ఆయన వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చని ఆయన తెలిపారు. గన్నవరం లో ఐటి సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు వెంకట్రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వర రావు, తుమ్మల ఉదయ్, యనమదల సుధాకర్, ముల్పూరి సాయికళ్యాణి, చల్లగుళ్ల లోకేశ్వరరావు, వీరమాచినేని సత్యప్రసాద్, కాటూరి విజయభాస్కర్, కుమార్, చల్లగుళ్ల పాండురంగారామ్ తదితరులు పాల్గొన్నారు.